# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక | అవినీతిపై నిఘా | RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 6 సంపుటి : 13 - సంచిక 194 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 30- 11 - 2024 పేజీలు : 8




**మహారాష్ట్రలో బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా... 9 మంది మృతి**






## బియ్యం మాఫియా రాష్ట్రమంతా విస్తరించింది

**మంత్రి నాదెండ్ల మనోహర్**

- కాకినాడ పోర్టులో పీడీఎస్ బియ్యం తనిఖీలు
- పవన్ కల్యాణ్ తో కలిసి తనిఖీ చేసిన నాదెండ్ల
- బియ్యం మాఫియాను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడ

-మిగతా 2లో

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టులో పీడీఎస్ బియ్యం తనిఖీలు చేపట్టారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు.

## భారీ మోసం..

## రూ.40కోట్లతో జంప్




**ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్‌లో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. రామాంజనేయులు అనే వ్యక్తి మాటలు విని దాదాపు 200 మంది ప్రజలు నిలువునా మోసపోయారు. దాదాపు రూ. 40 కోట్ల అతడికి చెల్లించారు. ఆ నగదు తీసుకుని అతడు ఊడాయించాడు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.**

ప్రజలను నట్టేట ముంచేందుకు పలు సంస్థలు, వివిధ యాప్‌లు పట్టుగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి.

వాటి మాయలో పడి ప్రజలు మోసపోతునే ఉన్నారు. అయినా అవి పుట్టుకు రావడం మాన లేదు.. వాటి మాయలో ప్రజలు పడడం ఆగ లేదు. అలా మాయలో పడి దాదాపు 200 మంది ప్రజలు బాధితులుగా మారిన ఘటన ఉమ్మడి కర్నూలు జిల్లాలో చోటు చేసుకుంది. నంద్యాల సమీపంలోని డోన్‌లో క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది.

### గత ప్రభుత్వ భూ కబ్జాలపై

## సీఎం చంద్రబాబు సమీక్ష

**గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భూ కబ్జాలతోపాటు అవినీతి, అక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు పలు ప్రశ్నలు సంధించారు.**

**అమరావతి, నవంబర్ 29:** గత జగన్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్ర మాలతోపాటు భూ కబ్జాలు భారీగా చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు సైతం భారీగా అందాయి. ఈ ఫిర్యాదులను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ చొరవ తీసుకుంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో సమీక్ష నిర్వహించారు.



## ప్లీజ్ నాన్న మమ్మల్ని చంపొద్దు..

## కాళ్లు పట్టుకున్నా కనికరించని తండ్రి

ఏపీలోని పల్నాడులో దారుణం జరిగింది. అప్పుల బాధతో తండ్రి తన ఇద్దరి కూతుళ్లను తీసుకుని కాల్వలోకి దూకాడు. దీంతో చిన్న కూతురు చనిపోయింది. పెద్ద కూతురు తండ్రి కాలు పట్టుకుని బతిమిలాడినా అతడి మనసు కరగలేదు. నీటిలోనే పెద్ద కూతురిని విడిచిపెట్టి ఒడ్డుకొచ్చేశాడు.





## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన సీఎం

- ఏపీకి వచ్చిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్
- కోవింద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చంద్రబాబు హాజరు
- కోవింద్, గవర్నర్, చంద్రబాబు మధ్య గంటపాటు భేటీ

2లో

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో కోవింద్ కూడా పాల్గొన్నారు. కోవింద్, అబ్దుల్ నజీర్, చంద్రబాబు మధ్య ఈ సమావేశం దాదాపు గంట పాటు సాగింది. రాజ్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా విచ్చేశారు.



## తినేస్తున్నారు..!

2లో

- విద్యార్థులకు అన్నం వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు
- మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ఏజెన్సీ దోపిడీ
- పిల్లల సంఖ్యకు.. బియ్యం కోటాలో తేడాలు
- వంట మనుషుల గౌరవ వేతనంలోనూ నొక్కుడే

**ఆదోని** మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు అందినకాడికి దోచేస్తున్నారు. అడిగేవారే లేరని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో 1952 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో భారీగా మిగులుతుందని వంట నిర్వహణకు పోటీ పడ్డారు. వైసీపీ ప్రభుత్వం మారి కూటమి అధికారంలోకి రావడంతో వంట ఏజెన్సీ నిర్వాహకులను కూడా మార్చారు. అధికార పార్టీకి చెందిన ఓ మహిళ నాయకురాలు తన డ్రైవర్‌కు చెందిన మహాలక్ష్మి గ్రూప్ ఏజెన్సీకి వంట చేసే బాధ్యతను అప్పగించేలా చేసుకున్నారు. సెప్టెంబరు 1 నుంచి మహాలక్ష్మి గ్రూప్ చెందిన భరత అనే వ్యక్తి వంట చేసే బాధ్యతను తీసుకున్నారు. 1952 మంది విద్యార్థుల్లో 150 మందిని డ్రాప్‌ఔట్ కింద చూపుతున్నారు. 1800 మంది ఉన్నట్లు రికార్డుల్లో చూపుతున్నారు. శుక్రవారం 1321వ ్ంది విద్యార్థులు బడికి హాజరయ్యారు. 1140 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తింటున్నట్లు ఆనలైనలో పొందుపరిచారు.

## వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం

- లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి
- ఆ తర్వాత రైతుల అరెస్టులతో ఆందోళనకర పరిస్థితులు
- అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన బాటపట్టిన బాధితులు
- ఎన్‌హెచ్‌ఆర్‌సీని కూడా ఆశ్రయించిన వైనం



లగచర్ల భూసేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. భూసేకరణ నిలిపివేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటన తర్వాత అర్ధరాత్రి అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బాధితులు అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనకు దిగారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ ఆర్‌సీ) కూ డా ఆశ్రయించారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఆర్‌సీ దీనిపై విచారణ చేపట్టింది. ఇలాంటి సమయంలో రేవంత్ సర్కార్ వెనక్కి తగ్గడం గమనార్హం.

## తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు శుభవార్త

- ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు ఇకపై 5 శాతం ఐఆర్
- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మధ్యంతర భృతి
- తాజాగా ఉత్తర్వులు జారీ

2లో



తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐఆర్ పెంచుతూ జీవో జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీల నాన్ టీచింగ్ స్టాఫ్,

## జగన్ కు ఈ అవార్డులన్నీ ఇవ్వొచ్చు

- జగన్-అదానీ అంశంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందన
- జగన్ నిజాన్ని ఒప్పుకోకుండా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శలు
- అవార్డుల జాబితాతో ప్రకటన విడుదల చేసిన మంత్రి




జగన్ రెడ్డి... అదానీ విద్యుత్ కుంభకోణం కేసులో మొగుడ్ని

2లో

# ప్లీజ్ నాన్న మమ్మల్ని చంపొద్దు.. కాళ్లు పట్టుకున్నా కనికరించని తండ్రి

ప్లీజ్ నాన్న.. మమ్మల్ని చంపొద్దు నాన్నా.. నీ కాళ్లు పట్టుకుంటా నాన్నా.. కాపాడు నాన్నా అని కూతురు మొరపెట్టుకున్నా కన్నతండ్రి మనసు కరగలేదే. తాను చేసిన తప్పుకు అభం సుభం తెలియని ఆ పసి పిల్లలను కడతేర్చాడు. తన ఇద్దరి కూతుళ్లతో ఆత్మహత్య చేసుకోవాలని వెళ్లి అతడు బతికిపోయి.. జాలి దయా లేకుండా కూతుళ్లను చంపేశాడు. ఈ వ్యవహారాన్నంతటినీ చూసిన ఓ వ్యాన్ డ్రైవర్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే..

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా ఈపూరు మండలం పనికుంట గ్రామానికి చెందిన తురుమెళ్ల వెంకట నాగాంజనేయ శర్మ వృత్తిరీత్యా ఓ దినపత్రికలో విలేఖరిగా చేస్తున్నాడు. అయితే నాగాంజనేయ శర్మ భార్య అనారోగ్యంతో మంచం పట్టడంతో.. తన ఇద్దరు కూతుళ్లు యామిని(10), కావ్య(7) అతడే చూసుకుంటున్నాడు.

**విపరీతంగా అప్పులు**

మరోవైపు నాగాంజనేయ శర్మ విపరీతంగా అప్పులు చేశాడు. దీంతో అప్పులిచ్చిన వారి నుండి అతడికి ఒత్తిడి ఎక్కువైంది. ఏం చేయాలో అర్థం కాలేదు. ఆపై ఓ నిర్ణయానికి వచ్చాడు. ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు. అయితే తనతో పాటే తన కూతుళ్లను కూడా అనంతలోకాలకు తీసుకుపోవాలనుకున్నాడు. దీంతో మంచం పట్టిన భార్యను వదిలేసి ఇద్దరు కూతుళ్ళతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయ్యాడు.

**ప్లీజ్ కాపాడు నాన్నా**

ఇద్దరు పిల్లలను ఆసుపత్రిలో చూపించాలంటూ బైక్ పై ఎక్కించుకొని ముప్పాళ్ల కాల్వలోకి బైక్‌ను తీసుకెళ్ళాడు. దీంతో ఊపిరాడక చిన్న కూతురు అక్కడికక్కడే చనిపోయింది. ఇక ఈత వచ్చిన నాగాంజనేయ శర్మ మునగకపోవడంతో పెద్ద కూతురు తండ్రి కాలు పట్టుకొని "నాన్న, మమ్మల్ని చంపొద్దు.. నాన్నా.. నీ కాళ్లు పట్టుకుంటా నాన్న.. నీళ్లలో మునిగిపోతున్నాం నాన్న, మమ్మల్ని బయటికి తీయి నాన్నా" అంటూ బ్రతిమిలాడింది.

కానీ ఏమాత్రం చలించని నాగాంజనేయ శర్మ కాలు పట్టుకున్న బిడ్డను వదిలించుకున్నాడు. దీంతో పెద్ద కూతురు కూడా మునిగి చనిపోయింది. ఇక నాగాంజనేయ శర్మకు ప్రాణం మీద తీపి పుట్టిందేమో.. పిల్లలని చంపేసి ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చేశాడు. ఇదంతా చూసిన పాల వాహనం డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నాగాంజనేయ శర్మను అదుపులోకి తీసుకొని, కాలువలో నుండి పిల్లల మృతదేహాలు బయటకి తీశారు.

# జగన్ కు ఈ అవార్డులన్నీ ఇవ్వొచ్చు

కొట్టి మొగసాలకెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు.

అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన రెండు లక్షల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ రెడ్డి... నిజాన్ని ఒప్పుకోకుండా... తానేదో తక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నానని, అందుకు తనకు బిరుదులు, అవార్డులు కూడా ఇవ్వొచ్చంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

"జగన్ రెడ్డికి నిజంగానే అవార్డులు, బిరుదులు ఇవ్వొచ్చు. తన అవినీతి సామ్రాజాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ప్రపంచ స్థాయిలో అవినీతి పరుడిగా పేరు సంపాదించినందుకు 'ఇంటర్నేషనల్ క్రిమినల్' అనే అవార్డు ఇవ్వొచ్చు. ప్రజా రాజధాని అమరావతి పై హామీని తుంగలో తొక్కినందుకు, హామీలు ఇచ్చి ప్రజలను మోసగించినందుకు 'నమ్మక ద్రోహి' అనే అవార్డు కచ్చితంగా ఇవ్వాల్సిందే.

ఆర్థిక నేరగాడిగా జైలు శిక్ష అనుభవించి దేశంలోనే అందరి కన్నా ఎక్కువ కాలం బెయిల్ పైన బయట ఉన్న వ్యక్తిగా ' బెయిల్ పక్షి' అనే బిరుదు ఇవ్వాల్సిందే. పదే పదే అబద్ధాలు చెబుతూ... చెయ్యని, చేయలేని గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డికి 'పిట్టల దొర' టైటిల్ కరెక్ట్ గా సెట్ అవుతుంది.

సిగ్గు లజ్జా ఉన్న ఏ వ్యక్తి కూడా చేయని విధంగా సొంత చెల్లెళ్లనే రోడ్ల మీదకు ఈడ్చి వారి పరువు తీసే లాగా సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టించి, వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినందుకు 'ఆంధ్ర భ్రష్ట రత్న' అవార్డు ఇవ్వొచ్చు. తన ఐదేళ్ల పాలనలో హత్యలు, దాడులతో హడలెత్తించినందుకు 'నరరూప రాక్షసుడు' బిరుదు సరిగ్గా సరిపోతుంది" అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు.

# తినేస్తున్నారు..!

**70 కేజీల బియ్యం ఎక్కడికి వెళ్లినట్లు..?**

1321 మంది హాజరైతే 1140 మధ్యాహ్న భోజనం తింటున్నట్లు లెక్కలు చూపిస్తూ.. ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల చొప్పున బియ్యం ప్రభుత్వం అందిస్తోంది. ఈ లెక్కన 171 కేజీల బియ్యాన్ని విద్యార్థులకు వడ్డించాల్సి ఉంది. మరి గురువారం వంద కేజీల బియ్యం మాత్రమే వండారు. అంటే మిగతా 71 కేజీల బియ్యం ఎక్కడికి వెళ్లాయో తెలియాల్సిన అవసరం ఉంది. ఈ ఒక్క రోజే కాదు ప్రతిరోజూ విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న లెక్కల్లో, బియ్యం కొలతల్లోనూ వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తోంది.

**గౌరవ వేతనంలోనూ నొక్కుడే..**

1800 మంది విద్యార్థులు ఉండడంతో పది మందికి ఓ కుక్, హెల్పర్లను నియమించుకోవచ్చని ఏజెన్సీలకు సూచించింది. ఒక్కొక్కరికి నెలకు రూ.3 వేల గౌరవ వేతనం అందిస్తోంది. పూర్తిగా వారి గౌరవేతనం డ్రా చేస్తున్నప్పటికీ వంట చేసేది మాత్రం కేవలం ఆరుగురు మాత్రమే. ఇందులోనూ నెలకు రూ.12 వేలు నొక్కేస్తున్నారు.

**ప్రభుత్వమే అన్ని ఇస్తున్నా..**

కూటమి ప్రభుత్వం మారాక మధ్యాహ్న భోజన పథకం మెనూలో భారీగా మార్పులు చేసింది. గురువారం ఆకుకూర పప్పు, అన్నంతో పాటు గుడ్డు అందించాలి. బియ్యం, గుడ్డు ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు కాంట్రాక్టర్ ద్వారా సరఫరా చేస్తోంది. వంట చేసేందుకు, ఇతర ఖర్చుల కోసం ఒక్కో విద్యార్థికి రూ.8.17 పైసలను చెల్లిస్తోంది. ఈ లెక్కన్న రోజుకు రూ.9313 విద్యార్థుల సంఖ్యను బట్టి వారికి చెల్లిస్తోంది. అయినప్పటికీ ఏజెన్సీ నిర్వాహకులు భారీగా దోచేస్తున్నారు.

**విద్యార్థుల హాజరు అడిగితే హెచఎం చిందులు**

విద్యార్థుల హాజరు అడిగితే ఆంధ్రజ్యోతిపై హెచఎం చిందులు వేశారు. విద్యార్థుల హాజరు.. భోజనం తింటున్న విద్యార్థుల సంఖ్య, భోజనం తయారీకి బియ్యం వేసిన లెక్కను అడిగితే ఆ పాఠశాల హెచఎం అలిం సిద్ధికి అసహనం వ్యక్తం వేశారు. తన పర్మిషన లేకుండా ఎలా వస్తారని, ఏదైనా వివరాలు కావాలంటే రాతపూర్వకంగా ఇవ్వాలంటూ ఎదురు దాడికి దిగారు. 'మీకెందుకు చెప్పాలి.. మాకు నిబంధనలు ఉన్నాయి. అంటూ రిపోర్టర్ ఫొటోను తన సెల్ ఫోనలో తీసుకున్నారు.

**కొరవడిన పర్యవేక్షణ**

విద్యాశాఖ అధికారులు తూతూ మంత్రంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షణ చేసి వెళుతున్నారు. పాఠశాల హెచఎం, వంట ఏజెన్సీ వారు చెప్పిందే లెక్క. గుడ్డిగా సంతకం చేసి తనిఖీ చేసినట్లు వెళ్లిపోతున్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

**నిబంధనలు పాటించకపోతే చర్యలు**

**– శ్యామ్యూల్ పాల్, డీఈఓ, కర్నూలు**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలి. ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకంలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని సూచించింది. పాఠశాలలోని విద్యార్థులంతా భోజనం చేసేలా వారిని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. వంట ఏజెన్సీలు సైతం మెనూ పాటించకపోతే చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా వంట మనిషితో పాటు సహాయకులు ఉండాల్సిందే. నిబంధనలు పాటించకుండా బియ్యం వినియోగంలో తారతమ్యం ఉంటే సహించే ప్రసక్తే లేదు. చర్యలు తీసుకుంటాం. ఆ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రికార్డులను తెప్పించుకుని పరిశీలిస్తాం.

# ఆ ధనరాశులు ఎక్కడివి?

'సోలార్' కరెంటుని సప్లై చేసే కాంట్రాక్టుల కోసం, అదానీ అనే ఒక పెద్ద పెట్టుబడిదారుడు, దేశంలోని కొన్ని రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు దాదాపు రెండు వేల కోట్ల రూపాయల లంచాలిచ్చాడని, వారం కిందట పత్రికలూ, టీవీలూ సరికొత్త వార్తలిచ్చాయి! 'అదానీ లంచాల కహానీ' అనీ, 'లంచాల అవదానీ' అనీ, సరదా శీర్షికలు పెట్టి మరీ! లంచాల వార్తల వెనక ఒక పెద్ద కథ వుంది! అదేమిటంటే, సూర్యుడి వల్ల వచ్చే ఎండ వేడినించీ కరెంటుని(సోలార్ ఎనర్జీని) తయారు చేయించడం కోసం, అదానీ కంపెనీ, ప్రపంచ వ్యాప్తంగా, 6 వేల, 3 వందల కోట్ల పెట్టుబడులు సేకరించిందట! వాటిల్లో 15 వందల కోట్లని అమెరికాలోని బ్యాంకుల నించీ, అక్కడి ఇతర ఆర్థిక సంస్థల నించీ కూడా! అలా అమెరికా నించీ నిధులు సేకరించిన స్వదేశీ, విదేశీ కంపెనీలు ఏవైనా, తమ వ్యాపార ప్రయోజనాల కోసం, ఏ దేశంలో అయినా, ప్రభుత్వనేతలకు గానీ, అధికారులకు గానీ, లంచాలుగా ఇచ్చినా, ఇస్తానని ఆశజూపినా, అది అమెరికాలో ఒక చట్టం ప్రకారం పెద్ద నేరం అట! అందుకే, అదానీ కంపెనీ మీద అమెరికా కేసులు పెట్టింది. అదానీ నేరం కొన్ని సంవత్సరాల క్రితమే జరిగినా, అదానీ మీద వున్న అమెరికా కేసుల వివరాలు మొన్నీ మధ్యే బయటపడడంతో, భారతదేశంలో ప్రతిపక్షాలు, అదానీ మీద, కేంద్ర ప్రభుత్వం, అరెస్టుతో సహా, చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్నాయి. అదానీ, మోదీకి అత్యంత సన్నిహిత పెట్టుబడిదారీ మిత్రుడు కాబట్టి, అతని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోదని ప్రతిపక్షాలకు గట్టి అనుమానాలు!

అదానీ ఇచ్చిన లంచాల వ్యవహారం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ వున్న కాలంలో జరిగిందట! 'జగన్‌కి 1750 కోట్లు' లంచంగా ముట్టిందట! ఏది ఏమైనా, ఆ లంచాలు ఎవరు ఎవరికి ఇచ్చారో, ఎంత ఇచ్చారో, నోట్ల రూపంలో ఇచ్చారా, బంగారు నాణాల రూపంలో ఇచ్చారా, బహుమతుల రూపంలోనా, ఏ రూపాల్లో ఇచ్చారోబీ ఆ లంచాలు తీసుకున్న వాళ్ళు వాటిని ఎక్కడ ఎలా దాచుకున్నారో– ఆ వివరాలన్నీ మనకి అనవసరం. 'మనకి' అంటే, 'శ్రామిక ప్రజలకు' అని. శ్రామిక ప్రజలు అంటే, రకరకాల స్థాయిల్లో, ఇటూ, అటూ, మేధా శ్రమలూ, శారీరక శ్రమలూ చేసేవారు అనే కదా? ఆ లంచాలు ఇవ్వడానికి, వేల కోట్ల ధనరాసులు, ఆ లంచాలిచ్చే వ్యక్తికి ఎలా వచ్చాయి, ఎక్కణ్ణించీ వచ్చాయి అన్నదే మనకి ముఖ్యంగా రావలిసిన ప్రశ్న! అయితే, దీనికి సాధారణంగా మనలోనే కొందరు చెప్పుకునేది ఏమిటంటే: 'ఏముందీ, అదానీకి, అతడి పెట్టుబడుల వల్ల లాభాలు వస్తాయి కాబట్టి, ఆ లాభాల నించే, కొంత ఇస్తాడు' –అని! కానీ, మనకి అసలు తెలియవలిసింది, లంచాల డబ్బు గురించి కాదు, 'లాభాల' డబ్బు గురించే! అయినా, లాభం రావడం చాలా సహజమైన విషయం అయినట్టే, పెట్టుబడికి వడ్డీ లాభాలు రావా, రావొద్దా– అని, ప్రపంచ జనం, ఆర్థికవేత్తలతో సహా అందరూ అనేస్తారు, భావిస్తారు! లాభానికి వున్న మూల కారణం గురించి, దాని రహస్యం గురించి 160 ఏళ్ళ క్రితం, మార్క్స్ వచ్చి చెప్పేవరకూ ఎవరికీ సరిగా తెలీనే తెలీదు. ఈ సోలార్ కరెంటు పరిశ్రమనే ఉదాహరణగా తీసుకుని, ఆ రహస్యం ఏమిటో తెలుసుకో గలం, మార్క్సుని చదివి.

ఏ పరిశ్రమలో అయినా, అది ఒక్క నిమిషం నడవాలన్నా, దానికి 2 అంశాలు కావాలి! సోలార్ పరిశ్రమకీ అలాగే, 2 అంశాలే! (1) కరెంటుని తయారు చేయడానికి మొట్టమొదట కావలిసిన 'సాధనాలు'. ఆ సాధనాలకి ఏవో పేర్లు వుంటాయి. సోలార్ పానల్సూ, మిరర్సూ, ఇన్వర్టర్లూ, వైర్లూ, గ్రిడ్లూ, మీటర్లూ, బ్యాటరీలూ, వగైరా వగైరాలు. ఆ సాంకేతిక వివరాలు దేనికైనా వుంటాయి. అవి అనవసరం. 'ప్రారంభ పదార్థం' ఇక్కడ సూర్యుడి నించీ వచ్చే ఎండే! ఎండ బాగాపడే అనేక ఎకరాల, విశాలమైన భూమి కూడా సహజ సాధనంగా కావల్సిందే ఇక్కడ. (2) ఆ సాంకేతిక సాధనాలతో సోలార్ కరెంటుని తయారు చేసి, దాన్ని నిల్వచేసి, దాన్ని పంపిణీ కూడా చేయడానికి ఎంతోమంది ఇంజినీర్లూ, రకరకాల టెక్నీషియన్లూ, నైపుణ్యం గల కార్మికులూ, సాధారణ శ్రమల కార్మికులూ కూడా ఎందరో కావాలి. వాళ్ళకి జీతాలు ఇస్తేనే, వాళ్ళకి పోషణ కదా? కాబట్టి, మొదట సాధనాలకు అయ్యే ఖర్చూ, తర్వాత శ్రామికులకు ఇచ్చే జీతాల ఖర్చూ– ఈ 2 ఖర్చులే 'పెట్టుబడి' అవుతాయి. ఈ పెట్టుబడి, ఎంత వుండాలో, జరగవలిసిన పనినిబట్టే కదా? ఎంత భూమిలో, ఎన్ని సాధనాలతో, ఎంత మంది కార్మికులతో, ఎంత 'సోలార్ కరెంటుని' తయారు చేయించాలనుకుంటారో, దానిని బట్టి ఎంత డబ్బు కావాలో వుంటుంది.

ఉదాహరణకి, బాగా ఎండలు వుండే రాజస్తాన్‌లో, 14 వేల ఎకరాల్లో, సోలార్ పరిశ్రమ పెట్టాలంటే, 50 వేల కోట్లు అవుతుందని ఒక లెక్క–అట! ఆ లెక్కల వివరాల గందరగోళంలోకి మనం, ఇంతకన్నా వెళ్ళొద్దు. ఎందుకంటే, ఎవరు ఎంత పెట్టుబడిని పోగుచేసుకోగలిగితే, దాన్ని బట్టి పరిశ్రమని చిన్నదో, పెద్దదో పెట్టుకుంటారు.

ఇక్కడ మన ప్రశ్న: లంచాల్ని ఐదో, పదో కాకుండా, కోట్లలో ఇవ్వాలంటే, వాళ్ళు భారీ పరిశ్రమ పెట్టాలి. దానికి భారీ పెట్టుబడి డబ్బు కావాలి కదా? ఈ గోలంతా ఎందుకంటే, ఏ పరిశ్రమకి అయినా, చివరికి లాభం ఎలా వస్తుందో తెలియడానికి. లాభం గురించి తెలిస్తే, లంచం గురించి తెలుస్తుంది. కాబట్టి, అసలు తెలుసుకోవలిసిన రహస్యం, లాభం ఎలా వస్తుంది?– అనే గానీ, కోట్ల కోట్ల లంచాలు ఎలా ఇస్తారు– అని కాదు. సోలారు కరెంటు పరిశ్రమని ఒక ఉదాహరణగా చెప్పుకుందాం. ఈ పరిశ్రమలో, సోలార్ కరెంటుని తయారు చేయడానికి, సాధనాల కోసం ఖర్చుని 80 అనుకుందాం. ఆ సాధనాలను ఉపయోగిస్తూ, సోలార్ కరెంటు తయారవడానికి అవసరమైన 'శ్రమలు' చేసే కార్మికులందరి జీతాలూ కలిసి 20. ఇది రెండో ఖర్చు. 2 ఖర్చులూ కలిసి 80o20=100. ఇదే పెట్టుబడి. కరెంటు తయారైంది. ఇదే కొత్త సరుకు. దీన్ని అమ్మడానికి పెట్టుబడిదారుడే ధరని నిర్ణయిస్తాడు. ఇక్కడ ఈ సరుకు ధర 120. ఈ ధరతో అమ్మకం జరుగుతుంది. 100 ఖర్చుతో తయారు చేసిన కరెంటుకి, 120 ఎలా వచ్చింది? ఆ 20 అదనంగా ఎలా వచ్చిందో, క్లుప్తంగా చెప్పుకోవాలంటే: (1) సాధనాలు 80 విలువ గల శ్రమతో గతంలో తయారయ్యాయి. అవి నిర్జీవమైనవి కాబట్టి, అవి ఏ శ్రమా చెయ్యవు. అందుకే, అవి తమ విలువకంటే, ఎక్కువ విలువని ఇవ్వలేవు. వాటి విలువ 80గానే వుంటుంది గానీ పెరగదు. అయితే, తయారైన సరుకుని (కరెంటుని) 120కి అమ్మినప్పుడు, ఆ 120లో, సాధనాల 80 విలువని తీసివేస్తే, మిగిలిన 40 విలువ ఏమిటి? సాధనాలను ఉపయోగిస్తూ, కార్మికులు, పనిదినం అంతా, కొత్తగా చేసిన శ్రమల విలువ అది. కానీ, యజమాని కార్మికులకు జీతాల పేరుతో ఇచ్చేది 20 విలువ మాత్రమే! పనిదినం 10 గంటలనుకుంటే, మొదటి 5 గంటల్లోనే, కార్మికులు 20 విలువగల శ్రమ చేసేస్తారనుకుందాం. అంటే, వాళ్ళకి యజమాని ఇచ్చే జీతం విలువకి సమానమైన శ్రమ చేసేస్తారన్నమాట! మిగతా 5 గంటలలో కార్మికులు చేసే శ్రమ అంతా, పెట్టుబడిదారీ యజమానికి, డబ్బు తీసుకోకుండా, ఉచితంగా, కార్మికులు అదనంగా 'శ్రమ' చేసిపెడుతున్నారని అర్థం! అదే అదనపు విలువ. దాన్నే పెట్టుబడిదారీ ఆర్థికశాస్త్ర భాషలో నాజూగ్గా 'లాభం' అంటారు. జీతాల విలువని మించి, అదనంగా విలువ లాగేలా పనిచేయించడమే 'శ్రమ దోపిడీ'! ఈ లాభం (మార్క్స్ మాటల్లో 'అదనపు విలువ') మన ఉదాహరణలో, 20. (ఒక వేళ, 120 విలువ గల సరుకుకి ధరని పెంచి, 140కి అమ్మినా, పెరిగిన ధర కూడా, జరిగిన అదనపు శ్రమ విలువే. 20 అదనపు శ్రమ విలువగా వున్నది, ధరని పెంచినప్పుడు 40 అదనపు శ్రమ విలువగా కూడా విస్తరించిందని అర్థం.

అంటే, ఇక్కడ ధర, శ్రమ విలువే!) అది, కొన్ని భాగాలుగా పంపిణీ అవుతుంది: (1) సోలార్ కరెంటు తయారీకి ఉపయోగించే సాధనాలు ఏ భూమిమీద అయితే అమర్చుతారో, ఆ భూమికి 'కౌలు' పేరుతో, లేదా 'అద్దె' పేరుతో కొంత వెళ్తుంది. (2) పెట్టుబడి కోసం డబ్బు ఇచ్చిన బ్యాంకులకి 'వడ్డీ'గా కొంత వెళ్తుంది. (3) ప్రభుత్వానికి కట్టే పన్నులు. (4) కాంట్రాక్టులు ఇప్పించినందుకు ప్రభుత్వ పెద్దలకు ఇచ్చే లంచాలు. (6) చివరికి మిగిలేది, తన సంస్థకి లాభం. ఈ లాభం డబ్బుల్లో, కొంత తన కుటుంబ పోషణకీ, విలాసాలకీనూ! ఎక్కువ భాగం, తన శ్రమ దోపిడీని పెద్ద ఎత్తున సాగించడానికి అవసరమైన అదనపు పెట్టుబడిగా వాడతాడు.

చివరికి తేలింది ఏమిటీ అంటే, లంచాలు అనేవి, కార్మికుల శ్రమల్ని దోచి సంపాదించిన 'లాభాల' (అదనపు విలువల) నించే వస్తాయి– అని! కాబట్టి, మేధా శ్రామికులారా! శారీరక శ్రామికులారా! లంచాలు ఇచ్చే వాళ్ళ కుటుంబాలనూ, లంచాలు తీసుకునే వాళ్ళ కుటుంబాలనూ పోషించేది కార్మికవర్గమే! అంటే, మనమే అని గ్రహించండి! ఈ గ్రహింపుని కార్మిక వర్గానికి ఇవ్వకుండా, ఎన్ని పేపర్లలో, ఎన్ని టీవీల్లో, ఎన్ని యూట్యూబుల్లో, ఎంత రాసినా, మాట్లాడినా, అవన్నీ కాయితాల కబుర్లే! కాలక్షేపం కబుర్లే అవుతాయి. అవి,

# బియ్యం మాఫియా రాష్ట్రమంతా విస్తరించింది

"కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 51 వేల టన్నుల బియ్యాన్ని సీజ్ చేశాం. దీనిలో 26 వేల టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించాం. సరకును సీజ్ చేసినా, దాన్ని కోర్టు నుంచి విడిపించేందుకు పెద్ద వ్యక్తుల ప్రయత్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పని చేస్తోంది. ప్రజా ధనాన్ని రక్షించాలనే బలమైన కాంక్షతో ప్రభుత్వం పని చేస్తోంది.

బియ్యం మాఫియా వెనుక ఉన్న అసలు శక్తులను కచ్చితంగా బయటపెడతాం. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఈ మాఫియా విస్తరించింది. దీన్ని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రణాళికలు రూపొందిస్తాం. ప్రజలకు అవసరం అయిన బియ్యం ప్రజలకే చెందేలా చూస్తాం" అన్నారు.

# రాష్ట్ర గవర్నర్ ను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ రెండ్రోజుల పర్యటన నిమిత్తం నిన్న విజయవాడ వచ్చారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అధికారిక బంగ్లాలో కోవింద్ బస చేయనున్నారు. రేపు (శనివారం) కేఎల్ యూనివర్సిటీలో జరిగే స్నాతకోత్సవంలో కోవింద్ పాల్గొంటారు.

# తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు శుభవార్త

సహకార సొసైటీల ఉద్యోగులు, ఆయా సంస్థల పెన్షనర్లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా మధ్యంతర భృతి అందుకోనున్నారు. మూల వేతనం (బేసిక్ పే)పై 5 శాతం ఐఆర్ పెంచుతున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రభుత్వం గతేడాది అక్టోబరులో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఐఆర్ పెంచింది. తమకు కూడా పెంచాలన్న వివిధ వర్గాల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రేవంత్ సర్కారు... ఆ మేరకు జీవో జారీ చేసింది.

# అనుసంధానానికున్న అడ్డంకులు సీఎంకు వివరించారా?

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జల వనరుల శాఖలో కదలిక వచ్చింది. పైగా మొన్నటి బడ్జెట్‌లో మెట్ట ప్రాంతాల్లోని పెండింగ్ ప్రాజెక్టులకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి బాగానే నిధులు కేటాయించారు. వాస్తవం చెప్పాలంటే కొన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యయం చేయడం కుదరదు. ఉదాహరణకు%–% గాలేరు నగరి సుజల స్రవంతికి రూ.2438.84కోట్లు కేటాయించారు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నాలుగైదు నెలల్లో ఈ నిధులు వ్యయం చేయలేరు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి గోదావరి %–% కృష్ణ %–% పెన్నా నదుల అనుసంధానాన్ని తెరపైకి తెచ్చి దానిపై దృష్టి సారిస్తున్నారు. ఒక విధంగా ఈ అనుసంధానం రాష్ట్రానికి అవసరం కూడా. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ అనుసంధానానికి పలు అడ్డంకులు తప్పవేమో.

ఆ మాట కొస్తే ఈ అనుసంధానానికే కాదు, రాయలసీమలో కొన్ని పథకాలకు, ఉత్తరాంధ్రలో వంశధార %–% నాగావళి నదుల అనుసంధానికి అంతర్ రాష్ట్ర జల వివాదం అడ్డంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యంగా అంతర్ రాష్ట్ర జల వివాదాల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. ఇవన్నీ అటుంచి కేంద్ర ప్రభుత్వం గోదావరి %–% కావేరి అనుసంధానం గురించి పట్టువదలని విక్రమార్కుడులా కొన్నేళ్లుగా వ్యవహరిస్తోంది. ఈ మధ్య రాష్ట్ర జల వనరుల శాఖపై సమీక్షా సమావేశాలు జరిగినప్పుడు అంతర్ రాష్ట్ర జల వివాదాల విషయం గాని, గోదావరి %–% కావేరి నదుల అనుసంధానం గాని ప్రస్తావనకు రాలేదు. రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చారో లేదో తెలియదు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి %–% కావేరి అనుసంధానం అంశంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ముందుగా తెలితేనే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుబడుతున్న గోదావరి %–% కృష్ణ %–% పెన్నా అనుసంధానంపై ముందుకు వెళ్లేందుకు వీలు కలుగుతుంది. పైగా ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ్‌ను కలసి రాష్ట్రం ప్రతిపాదిస్తున్న అనుసంధానానికి ఆర్థిక సాయం అభ్యర్థించారంటే గోదావరి %–% కావేరి అనుసంధానం అంశంపై ఏ వైఖరి తీసుకొంటారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ గోదావరి %–% కావేరి అనుసంధానాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ అడ్డు పడకుండా ఉంటే ఎప్పుడో జరిగిపోయేది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సవాలక్ష షరతులు పెడుతోంది. పైగా ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఉన్నా తన వాటా నీళ్లు ఇచ్చేందుకు అడ్డు చెబుతోంది. మున్ముందు ఏం జరుగుతుందన్నది పక్కన పెడితే గోదావరిలో రెండు తెలుగు రాష్ట్రాల వాటాలు ఇంకా తేలలేదు. తెలంగాణ అడ్డగోలుగా వాదిస్తోంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1480 టీఎంసీల్లో తమ వాటా 967.94 టీఎంసీలనీ, ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 530 టీఎంసీలనీ తెలంగాణ వాదన. ఇటీవల జరిగిన గోదావరి యాజమాన్య బోర్డు సమావేశంలో సీతమ్మ సాగర్ డీపీఆర్‌ను తెలంగాణ సమర్పించినపుడు ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్లు నికర జలాలు లేవని అభ్యంతరం చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ వాటా 530 టీఎంసీలేనని తెగేసి చెప్పారు. అయిదేళ్లు అధికారంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి కేసీఆర్ ఏం చెబితే దానికి తలూపడంతో సరిపెట్టారు. ఫలితంగా కృష్ణా నదీ జలాలు తిరిగి పంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పడి తెలంగాణ రొట్టె విరిగి నేతిలో పడింది. అదే సమయంలో కనీసం గోదావరి జలాల వాటా విషయం గట్టిగా పట్టించుకోకపోవడంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఇబ్బందిపడవలసి వస్తోంది కేసీఆర్ తన హయాంలో గోదావరిపై పలు ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ఇప్పుడు అవన్నీ చకచకా నిర్మాణం సాగితే, ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి ఒక్క పోలవరం తప్ప మరే పథకమూ నిర్మాణంలో లేదు. అదే జరిగితే కేవలం వరద జలాలపై ఆధారపడి గోదావరి %–% పెన్నా అనుసంధానం చేపట్టాల్సి ఉంటుంది. కాగా మొన్న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మరో ప్రతిపాదన చేసినట్లు వార్తలు వచ్చాయి. కృష్ణా నదికి వరద వచ్చే సమయంలో ఆ నీటిని ముందుగా తరలించే విధంగా ప్రణాళిక వుండాలని, కృష్ణలో వరద లేని రోజుల్లో గోదావరి జలాలు తరలించే విధంగా రూపకల్పన చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. కృష్ణలో వరద ఉన్న రోజుల్లో వినియోగించే జలాలు కూడా ఆంధ్రప్రదేశ్ వాటాలో వేయాలని తెలంగాణ వాదిస్తోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదలై సముద్రంలో కలిసే సమయంలో వాడుకొనే నీళ్లు తమ వాటాలో వద్దని ఆంధ్రప్రదేశ్ కోరుతున్నా తెలంగాణ పట్టించుకోవడం లేదు. కృష్ణా యాజమాన్య బోర్డు కేవలం మేక చన్నుగా మిగిలిపోయింది. కృష్ణా వరద జలాలకే కాకుండా గోదావరి వరద జలాలకూ తెలంగాణ మోకాలడ్డుతున్న అంశం రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారా?

జగన్మోహన్‌రెడ్డి తన హయాంలో కేసీఆర్ నిర్దేశంలో అంతర్ రాష్ట్ర జల వివాదాలు నడిపేవారు. జగన్మోహన్‌రెడ్డికి ఎవరూ చెప్పేందుకు సాహసించేవారు కాదు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు అలా కాదు కదా? మున్ముందు ఎదురు కానున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి ఇంజనీరింగ్ అధికారులు తేవలసి ఉంది. కృష్ణ ఆయకట్టుకు రెండు వైపుల నుంచీ నీటి సరఫరా వుంటే వాళ్ల దృష్టిలో గోదావరి జలాలు అవి ఏ నీరైనా కృష్ణ ఆయకట్టుకు వస్తే కృష్ణలో మిగులు నీళ్లు తమకు కేటాయించాలనే డిమాండ్‌తోనే ట్రిబ్యునల్ ఏర్పాటు సాధించారు. ప్రధానంగా ఈ డిమాండ్‌తోనే ట్రిబ్యునల్‌లో తెలంగాణ వాదిస్తోంది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే లోపు ఈ అనుసంధానం ఎంత వరకు న్యాయపరంగా నిలుస్తుందో, ఒకవేళ అమలుకు పూనుకొంటే ట్రిబ్యునల్ తీర్పుపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ముఖ్యమంత్రికి ఇంజనీరింగ్ అధికారులు తప్పకుండా వివరించాలి.

పైగా ఇంతటి భారీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించడం అసాధ్యం. ఇతర ఏ సంస్థ నుంచైనా అప్పు తేవాలంటే కేంద్ర జల సంఘం ఆమోదం తప్పనిసరి. కేంద్ర జలసంఘమే కాదు, అప్పు ఇచ్చే సంస్థలు కూడా నికర జలాలు లేనిదే పైసా ఇవ్వవు. విదేశీ సంస్థలే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఉపాంగాలైన సంస్థలు కూడా ఈ నిబంధన పాటిస్తాయి. ఒకవేళ గోదావరి%–%కావేరి అనుసంధానంలో భాగంగా ఈ పథకం చేపట్టాలంటే పోలవరం నుంచి సాధ్యం కాదని ఈ పాటికే తేలిపోయింది. ఎందుకంటే పోలవరం వద్ద నికర జలాలు లేవు. ఈ పాటికే నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిరె శ్రీరాం వీలు కాదని తేల్చి చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఒకవేళ సమ్మక్క బ్యారేజీ నుండి గోదావరి కావేరి అనుసంధానం మొదలుపెడితే గోదావరి పెన్నా అనుసంధానం ఎంత వరకు సాధ్యం? గోదావరి కావేరి అనుసంధానం చేపడితే ఆంధ్రప్రదేశ్‌కు దక్కేది కేవలం 80టీఎంసీలు మాత్రమే. జగన్మోహన్‌రెడ్డి దాష్టీకం లేకుండా తెలంగాణతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో అంతర్ రాష్ట్ర జల వివాదం ఒక కొలిక్కి వచ్చి ఉంటే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రతిపాదిస్తున్న గోదావరి %–% పెన్నా అనుసంధానంతో రాయలసీమతో పాటు ఉమ్మడి నెల్లూరు ప్రకాశం జిల్లాల పొలాలకు వరద ఉన్న రోజుల్లో కృష్ణ జలాలు మిగిలిన కాలంలో గోదావరి జలాలతో పునీతమయ్యేటివి. రాష్ట్ర జలవనరుల శాఖాధికారులు వచ్చే సమావేశంలో గోదావరి%–%పెన్నా అనుసంధానానికి మున్ముందు రానున్న న్యాయపరమైన అంతర్ రాష్ట్ర జల వివాదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నివేదించడం ఎంతైనా అవసరం.

## డాక్టర్ రవి కృష్ణకు ప్రతిష్టాత్మక జాతీయ ఐఎంఏ పురస్కారం

### -డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక సామాజిక సేవా పురస్కారం
### -25 సంవత్సరాల సామాజిక సేవకు ఐఎంఏ జాతీయస్థాయి గుర్తింపు



**నంద్యాల బ్యూరో. నవంబర్ 29 .పల్లె వెలుగు న్యూస్** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతి ఏటా జాతీయ మహాసభల సందర్భంగా ప్రధానం చేసే పురస్కారాలను ప్రకటించారు.

జాతీయస్థాయిలో ప్రతి ఏటా నిస్వార్ధ సామాజిక సేవలు చేసిన ఒకరికి ప్రకటించే ప్రతిష్టాత్మక డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారానికి ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణను ఎంపిక చేసినట్టుగా జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అశోకన్, డాక్టర్ అనిల్ నాయక్ ఢిల్లీలో ప్రకటించారు.

గత పాతిక సంవత్సరాలుగా నిర్విరామంగా డాక్టర్ రవి కృష్ణ నంద్యాలలో చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా పురస్కార ప్రకటనలో తెలియజేశారు.

ఈ పురస్కారాన్ని డిసెంబర్ 27, 28వ తేదీలలో హైదరాబాదులో జరగనున్న 99వ ఐఎంఏ జాతీయ మహాసభలలో అందజేయనున్నారు.

ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,తక్షణ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్ర నాయుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్, రాష్ట్ర శాఖ ఆర్థిక కార్యదర్శి డాక్టర్ తుమ్మల కార్తీక్, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనీల్ కుమార్ తదితరులు డాక్టర్ రవికృష్ణను అభినందించారు.

## పార్కుల్లో వసతుల కల్పనకు చర్యలు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ .** నగరంలో ఉన్న పార్కుల్లో అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం ఆయన 42వ వార్డులో వాణిజ్య నగర్ పార్కుతో పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో సమస్యలపై చర్చించారు. జననివాసల మధ్యలో పిచ్చి మొక్కలు తొలగించాలని, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - ఒకటో పట్టణ సిఐ రామానాయుడు




**కర్నూలుపల్లె వెలుగు న్యూస్** .విద్యార్థులు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన ఉండాలని ఒకటో పట్టణ సీఐ రామానాయుడు అన్నారు. కర్నూలు పాత నగరంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ఏజీఎం రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామానాయుడు మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడకం వల్ల ఉపయోగాల తోపాటు, మోసపూరిత ప్రకటన సైతం వస్తుంటాయని అలాంటి ప్రకటనలతో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అపరిచితులు చేసే కాల్చుకు రెస్పాండ్ అవ్వద్దు అని సూచించారు. విద్యార్థుల రక్షణ కోసం స్టేషన్లో ప్రత్యేకంగా దిశ ఆఫీసును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ అజీజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం ఆర్ ఎఫ్

### లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి సవిత



**అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 29పల్లె వెలుగు న్యూస్** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యా%శీ%పు కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం కు చెందిన

6 మంది లబ్ధిదారులు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సవిత

అంగల ప్రసాద్ 258,617రామస్వామి 93,010,వి సురేష్ 133,062 ఉప్పర గంగాధర్ 30,785

రామక్క 30,000

బెస్త బాబు 142,290 రూపాయలు మొత్తం 6,87,744 లక్షల రూపాయలు విలువైన చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యిన చెక్కులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవిత అందజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# బయోట్రిమ్ వద్ద పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టండి.



### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్** నగరపాలక సంస్థ పరిధిలోని కరకంబాడి రోడ్డు మార్గంలో గల బయో ట్రిమ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ఇంజినీరింగ్, హెల్త్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ఉపాధ్యాయ నగర్ రోడ్డు, బయో ట్రిమ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, మురుగు నీటి కాలువల నిర్మాణం పై ఇంజినీరింగ్, హెల్త్, ప్లానింగ్ అధికారులతో శుక్రవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయో ట్రిమ్, ఉపాధ్యాయ నగర్ రోడ్డు మధ్య ఉన్న మురుగునీటి కాలువ సరిగా లేనందున అపరిశుభ్రత ఎక్కువగా ఉందని, వీధికుక్కలు లోనికి వస్తున్నాయని, జింకలు, దుప్పులు రోడ్లపై వస్తున్నాయని బయో ట్రిమ్ అధికారులు, ప్రజలు పిర్యాదు చేశారని అన్నారు. ఈ మేరకు తనిఖీ కూడా చేయడం జరిగిందన్నారు. మానస సరోవర్ నుండి వినాయక సాగర్ వరకు ఉన్న మురుగు నీటి కాలువను నిర్మించాలని ఇందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే గోవింద ధామం ఎదురుగా చిన్న చిన్న దుకాణాలు ఉండడం వలన జింకలు, వాటికోసం చిరుత పులులు వస్తున్నాయని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ఈ దుకాణాలను



తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బయో ట్రిమ్, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని, వీధి కుక్కలు రాకుండా చర్యలు తీసుకోవాలని హెల్త్, వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మాహాపాత్ర, డి.ఈ.లు, ఏ.సి.పి.లు పాల్గొన్నారు.

# డైట్ విభాగంలో పేషంట్లకు మరియు వైద్యులకు నాణ్యమైన భోజనం అందించాలి





### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** .కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు గ్రాండ్ రౌండ్స్ లో భాగంగా ఈరోజు పలు విభాగాలైన ఏఎంసి, ఎస్ఐసియు, ఆర్ ఐ సి యు, గైనిక్, పీడియాట్రిక్, ఫార్మసీ డిస్పెన్సరీ, డైట్, 99 ఓపి, ఓల్డ్ గైనిక్ బ్లాక్, ఐడి వార్డ్ తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు.

ఆర్ ఐ సి యు మరియు ఏఎంసి విభాగంలో బెడ్ సైట్, వెంటిలేటర్స్ మరియు సెక్షన్ ఆపరేటర్లు అన్ని వసతులతో ఉండేటట్టు చూసుకోవాలని బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు.

బయో మెడికల్ ఇంజనీర్ ప్రతిరోజు అన్ని విభాగాలను తనిఖీ చేసి బయో మెడికల్ పరికరాల డీటెయిల్స్ ఇవ్వాలని ఆదేశించారు.

డైట్ విభాగంలో డాక్టర్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు అనంతరం ఏ డాక్టర్స్ వస్తున్నారో వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు రిజిస్టర్‌లో ఆహారం తీసుకున్న వైద్యులందరిని తనిఖీ చేసి వారి యొక్క సంతకాలు తీసుకోవాలని అన్నారు. డైట్ విభాగంలోని పేషెంట్లకు మరియు వైద్యులకు అందుతున్న భోజనం మెనూ డిస్ప్లే చేయాలని డైట్ సిబ్బందికి ఆదేశించారు.

డైట్ విభాగంలో పేషంట్లకు మరియు వైద్యులకు నాణ్యమైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి ఆదేశించారు.డైట్ విభాగానికి త్వరలో ఆకస్మిక తనిఖీ చేస్తానన్నారు.

ఓల్డ్ గైనిక్ బ్లాక్ లోని డ్రైనేజ్ మరమ్మత్తులను పూర్తి చేయాలని ఏపీఎంఐడిసి ఇంజనీర్లను ఆదేశించారు.ఆసుపత్రిలోని సూపర్ స్పెషాలిటీ విభాగం దగ్గర ఉన్న ఫైర్ ఫైటింగ్ పంపు రూమ్ ను పరిశీలించారు అనంతరం వాటి పనితీరు గురించి ఆరా తీశారు త్వరలో ఫైర్ ఫైటింగ్ పై మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలి శానిటేషన్ సిబ్బంది ఆదేశించారు.

ఆస్పత్రిలోని సెక్యూరిటీ సిబ్బందికి సెక్యూరిటీ మ్యాన్ పవర్ పెంచాలని సెక్యూరిటీ ఏజెన్సీకి ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ, డా.బి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్, .సావిత్రి బాయి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ





### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్..భాస్కర్

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ..ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసి రికార్డులు మరియు రిపోర్ట్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మరియు అసంక్రమిత వ్యాధుల సర్వే ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ సి డి 3.0 సర్వే లో భాగంగా ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ మరియు ఏ ఎస్ ఎస్ హెచ్ ఏ ఒక టీం గా వెళ్లి రోజుకు 5 గృహాలను సందర్శించి ఆ వివరాలను సంబందిత యాప్ నందు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము ద్వారా పిల్లలను తల నుంచి పాదం వరకు స్క్రీనింగ్ చేసే కార్యక్రమం లో భాగంగా 4%ఐ% ఆరోగ్య సమస్యలను గుర్తించే కార్యక్రమం గురువారము మరియు శనివారము జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో,పాఠశాలలలో నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం అదే గ్రామము లో జరుగుచున్న ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రువారం ఫ్రైడే – డ్రై డే కార్యక్రము లో బాగంగా ఆరోగ్య సిబ్బంది వారి పరిధిలోని గ్రామాలను సందర్శి%శీ%చి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండ పూర్తిగా తొలగించి దోమలు పెరుగుదలను అరికట్టవిదంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.తద్వారా దోమల వలన వ్యాప్తి చేందు మలేరియా, డెంగ్యు, చికున్ గున్యా , మెదడు వాపు , భోదకాలు వంటి వ్యాదులను అరికట్ట వచ్చునని తెలిపారు.ఈ వివరాలను ఫ్రైడే – డ్రై డే %ఖుజూజూ% నందు క్రమంతప్పక అప్ లోడ్ చేయాలని,ఒకవేల నీటి నిల్వలు గల ప్రా%శీ%తలను గుర్తించినట్లు అయితే ఆ వివరాలను వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్ నందు అప్ లోడ్ చేసి మరియు సంబ%శీ%దిత సచివాలయ సెక్రెటరీ ద్వారా సమస్య పరిష్కారం అగునట్లు చూడాలని ఆదేశించారు.ఈ కార్యకమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉలిందకొండ వైద్యదికారి డాక్టర్ రఘు , ఎం పి హెచ్ ఈ ఓ విజయ భాస్కర్ , ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29.పల్లె వెలుగు న్యూస్** కర్ణాటక రాష్ట్రంలోని విశ్వేశ్వరాయ టెక్నాలాజికల్ యూనివర్సిటీ మరియు ధర్మస్థల మంజునాధేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ , ధారవాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షట్టిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్ 2024-25 నందు ఈనెల 26 వ తేదీ నుండి నిర్వహిస్తున్న పోటీలలో శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల విద్యార్థులు 3వ స్థానాన్ని కైవాసం చేసుకొని జాతీయస్థాయిలో సత్తా చాటారు అని కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి సభా ముఖంగా తెలిపారు, ఆయన మాట్లాడుతూ దేశంలోని సౌత్ జోన్ విభాగంలో ఉన్న అన్ని యూనివర్సిటీల నుండి సుమారు 100 జట్లు పాల్గొనగా మూడవ రోజు జరిగిన సెమీఫైనల్ లో రేవా యూనివర్సిటీ, బెంగళూర్ పై విజయం సాధించి పోటీలో మూడవ స్థానాన్ని సంపాదించి జాతీయస్థాయిలో కళాశాల పేరును సుస్థిరం చేశారని, ఎంతో పట్టుదలతో, మెలుకువలతో ప్రదర్శన చాటి విజయ కేతనం ఎగురవేసిన విద్యార్థులను ప్రశంసిస్తూ ఇందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించిన యూనివర్సిటీ స్పోర్ట్స్ అథారిటీని, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.రాయలసీమ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శివ కిషోర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ నుంచి వెళ్లి జాతీయస్థాయిలో ప్రదర్శన చూపిన క్రీడాకారులను వారి వెంట ఉండి అన్ని విధాలుగా కావాల్సిన సహాయ సహకారాలు అందించి వారి విజయంలో కీలక పాత్ర పోషించిన డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.మరియు ఈ క్రీడాకారులు రాజస్థాన్ లోనీ ఎస్జేజేటి యూనివర్సిటీ లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ లో పాల్గొనడానికి అర్హత సాధించారు అని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాయక్ విజయకేతనం ఎగరవేసిన క్రీడాకారులను అభినందిస్తూ, వారిని మానసికంగా దృఢపరిచి వారికి సరైన మార్గం లో నడిపించిన డైరెక్టర్ హేమంత్ రెడ్డి ని ప్రశంసిస్తూ రాయలసీమ యూనివర్సిటీ పేరును మరియు రామకృష్ణ విద్యా సంస్థల పేరున జాతీయ స్థాయిలో నిలవడానికి కారణమైన కళాశాల యాజమాన్యం ను ప్రత్యేకంగా అభినందించారు.రామకృష్ణ విద్యాసంస్థలు అధినేత ప్రొఫెసర్ జి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సౌత్ జోన్ లో జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచి ప్రతి సంవత్సరం జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాత్మింటిన్ కి అర్హత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వీరు మే నెల లో జరగబోయే ఖేలో ఇండియా కు అర్హత సాధించినందుకు




క్రీడాకారులను ప్రశంసిస్తూ అక్కడ జరగబోయే పోటీలలో కూడా మంచి ప్రదర్శన చాటి మరిన్ని విజయలు సాధించాలని ఆకాంక్షించారు.రామకృష్ణ విద్యా సంస్థల ఫిజికల్ డైరెక్టర్ వి విజయ కుమారి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న సిహెచ్ఎస్ఆర్ ప్రణవి, ఏం. ఆకాంక్ష, జాహ్నవి, ఎల్. మామక్యా , ఎస్ ఫరిహ లను అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.వి.బి సుబ్బయ్య , ఎస్టేట్ మేనేజర్ ఏ.ఎస్ ప్రగతి రెడ్డి పాల్గొని క్రీడాకారులను ఇందుకు దోహదపడిన కళాశాల యజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాతృ శిశు మరణాల రేటు జీరో స్థాయికి తీసుకరండి







### గర్భిణీ స్త్రీ, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్** ):పుట్టిన వెంటనే నవజాత శిశువులు మృత్యువాత పడకుండా నిరంతరాయంగా పాలఫ్ చేస్తూ పిల్లలను సంరక్షించే బాధ్యత వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మేటర్నిటీ అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డా. పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీజ, డిఐఓ డా. ప్రసన్న, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో, అప్పుడే పుట్టిన నవజాత శిశువును సంరక్షించుకోవడంలో మెళుకువలతో కూడిన శిక్షణ ఇవ్వాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ప్రసవం తర్వాత మాతృ మరణాలు జరిగి పిల్లలను అనాధలు చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లి బిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం భాధకరమన్నారు. ఇది నాపని, ఇది వాళ్ళపని ఒకరి మీద ఒకరు వేసుకోకుండా సమన్వయంతో పనులు చేసుకుంటూ వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసమే ప్రతి సోమవారం అధికారులు, సిబ్బందిని ఒకే చోట సమావేశపరిచి కోఆర్డినేషన్ ఇబ్బంది లేకుండా పలు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వెళ్లడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇటీవల తాను అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు చిన్న గదిని కూడ శుభ్రం పెట్టుకోలేని స్థితిలో వున్నారన్నారు. పిల్లలకు గ్రుడ్లు ఇవ్వడంలో, పోషణ్ అభియాన్ కిట్ల సరఫరాలో నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత సమావేశంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశుమరణాలు జరిగాయని... వచ్చే సమావేశానికి జీరో స్థాయిలో ఉండాలని చెప్పినప్పటికీ ప్రస్తుత క్వార్టర్లో మూడు శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగడం బాధాకరమన్నారు. మాతృ శిశు మరణాల నివారణలో వైద్యశాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖలు పూర్తిగా వైఫల్యం చెందాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, సకాలంలో వైద్యం అందకపోవడం, పుట్టిన వెంటనే సరైన చికిత్స చేయకపోవడం, ముందస్తుగా ప్రసవం వంటి తదితర కారణాలతో మృత్యువాత పడుతున్నారని క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మెరుపరచుకొని భవిష్యత్తులో ఎలాంటి మాతృ, శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ వైద్య, స్త్రీ శిశు సంక్షేమ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుంది





### -నిత్యం పని ఒత్తిడితో ఉండే వారికి

### యోగా మంచి ఔషదంలా పనిచేస్తుంది

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు సాయుద బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆద్వర్యంలో నేడు పోలీస్ పెరేడ్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా యోగా ట్రైనర్ ఆశ సహకారంతో నిత్యం పని ఒత్తిడితో సిబ్బంది ఇబ్బందులు పడకుండా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని సదుద్దేశంతో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి ఎంతో ముందుచూపుతో మన సమాజాన్నిఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో యోగా అనే చక్కటి ప్రక్రియను ఏర్పాటు చెయ్యడం జరిగింది. మనకున్న ఒడిదుడుకులతో,పని ఒత్తిడితో ఎన్నోరకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ యోగాను తన దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని తద్వారా కొన్ని అనారోగ్య సమస్యలు దురమౌతాయి. యోగ సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని మరియు మానసిక ప్రశాంతత కల్గుతుంది. ధ్యానం,యోగా వల్ల ఎంతో ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణముగా జీవించడం ఎలాగో ధ్యానం ద్వారానే అలవడుతుందన్నారు. పోలీసులు విధులలో రోజువారి జీవితాలు ఆరోగ్య మానసిక ఒత్తిడికి గురవుతుంటారని, యోగ సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి పూర్తిగా బయటపడవచ్చునని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్లు ఇస్మాయిల్ ఆన్సర్ భాష రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ , శ్రీనివాసులు నంద్యాల టౌన్ లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సేంద్రీయ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం





### సేంద్రియ ఏరులతోనే

### పంటలకుఅధిక దిగుబడులు

**సిరివెళ్ల న్యూస్ : పల్లె వెలుగు న్యూస్ నవంబర్ 29.**

ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా కేవలం సేంద్రియ ఎరువులతో సాగైనా వ్యవసాయ ఉత్పత్తుల వల్ల ఎటువంటి అనారోగ్యం దరి చేరదని సంపూర్ణ ఆరోగ్యానికి సేంద్రియ ఎరువులతో పండించిన పంటల తోనే సంపూర్ణ ఆరోగ్యానికి సేంద్రియ ఉత్పత్తులే ఆధారమని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిళ్ళ రాజేష్ యాదవ్, డీజీఎం రాజేష్ కుమార్, ఏ ఎస్ ఎం.మోహన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు భరత్ ప్రశాంత్ లు అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా సంజామల మండల పరిధిలోని అల్వకొండ గ్రామంలో వినుత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.పి సంస్థ ఆధ్వర్యంలో రైతన్నలకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకొనిపంటల అధిక దిగుబడులు సాధించాలన్నారు. రసాయన ఎరువులతో రైతన్నలకు అధిక పెట్టుబడులుసంభవిస్తాయన్నారు. అధిక పెట్టుబడులు పెట్టిన పంట దిగుబడులుతగ్గుతాయి అన్నారు. రైతులు ఆర్థికంగాఇబ్బందులు పడతారన్నారు.

రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ బడా లోని నీటి బోరింగ్ ల సమస్యలను పరిష్కరించండి





**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 .పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల పట్టణంలోని స్థానిక 11వ వార్డు చాంద్ బాడా లో 3 చోట్ల నీటి బోరింగ్ సమస్యలు ఉన్నాయి. 1.భారత్ స్కూల్ పక్కన మట్టం సందులో ఉన్న బోరింగ్ పూర్తిగా చెడిపోయిన బోరింగ్ సమస్యలను పరిష్కరించాలని మరియు కొత్త సిమెంట్ రోడ్డు వేయడం వలన 2 బోరింగ్ చుట్టుగల సిమెంట్ కట్ట రోడ్డులో కలిసిపోయింది

1 నూర్ నర్సింగ్ హోమ్ దగ్గర ఉన్న బోరింగ్ అదేవిధంగా పావ్ రెసిడెన్సీ బ్యాక్ సైడ్ ఉన్న బోరింగ్ లకు చుట్టూ కొత్త సిమెంట్ కట్ట వేయాలి అని డిమాండ్ చేశారు.

11వ వార్డు చాంద్ బాడా ఎస్డిపిఐ పార్టీ బ్రాంచ్ ప్రెసిడెంట్ రియాజ్ మరియు బ్రాంచ్ జనరల్ సెక్రటరీ షేక్ సోహెల్ 11వ వార్డు సచివాలయం అడ్మిన్ సెక్రటరీ మగ్బుల్ హుస్సేన్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది.

# బర్డ్స్ పాఠశాలలో జూనియర్,డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా..

### టీడీపీ నేత భూమాజగత్ విఖ్యాత్ రెడ్డి



**సిరివెళ్ల న్యూస్:** ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో బర్డ్స్ హై స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన సెకండ్ ఫ్లోర్ ఓపెనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన జగత్ విఖ్యాత్ రెడ్డికి స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థినీ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన పాఠశాల భవనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భూమా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ముత్యాలపాడు లోని బర్డ్స్ స్కూల్ కి మా కుటుంబానికి ఎప్పటినుంచో అనుబంధం ఉందన్నారు. అప్పట్లో తమ తల్లి శోభా నాగిరెడ్డి స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని ఇప్పుడు మళ్లీ సెకండ్ ఫ్లోర్ ఓపెనింగ్ కార్యక్రమానికి తాను హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బర్డ్స్ స్కూల్లో టెన్త్ క్లాస్ వరకే కాకుండా ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి కాలేజీ ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని బర్డ్స్ స్కూల్ యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు.

అనంతరం బర్డ్స్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, టిడిపి నాయకులతో కలిసి యువ నాయకుడు భూమా విఖ్యాతి రెడ్డి స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు, చాగలమర్రి మాజీ సర్పంచ్ అన్సర్ భాష, అనంత విద్యాసంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి, రెండవ ఎంఈఓ న్యామతుల్లా, అపుష్మ అధ్యక్షుడు అమీర్ భాష, నంద్యాల ఎస్పీజీ స్కూల్ హెచ్ఎం జీవ లత, ముత్యాలపాడు ఎస్పీజీ స్కూల్ హెచ్ఎం నలిని, బర్డ్స్ స్కూల్ అడ్వైజర్స్ చాణక్య రాజు, మాణిక్య రాజు, బాలకృష్ణ, టిడిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, రమణారెడ్డి, రఘునాథరెడ్డి, శివారెడ్డి, తదితర నాయకులు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# గిరిపుత్రులకు అందని చదువులు

### -గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో

విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని, ఓవైపు విద్యా సంవత్సరం ముగిస్తుండడంతో పాఠ్యాంశాలు ఇప్పటికే పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. సమ్మెలో గురువులు పోరాటానికి దిగితే ఈ ఏడాది చదువు లేలా అంటూ వేలమంది విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారని, ఇదే కొనసాగితే పదవ తరగతి, ఇంటర్ ఫలితాలపై ప్రభావం పడుతోందని వారు ఎలా పాస్ అవుతారని శుక్రవారం ఓ ప్రకటన ద్వారా రాజు నాయక్ అడిగారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ

గిరిజన బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులే తమ బ్రతుకు కోసం పోరుబాట పట్టారు. గిరి పుత్రులకు చదువుతోపాటు ఆటపాటల్లో మెరికల్లా సానబేడుతున్న గురువులు నేడు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకురాలేక తమ బిడ్డల భవిష్యత్తును తలుచుకుంటూ కుంగిపోతున్నారని అన్నారు. 15 నుంచి 20 ఏళ్లుగా నమ్ముకుని ఉన్న ఉద్యోగం సందిగ్ధంలో పడడంతో వీధి లేక, దిక్కుతోచక, దారి కానరాక గత 13 రోజులుగా వివిధ వినూత్న కార్యక్రమాలతో విజయవాడ కేంద్రంగా ధర్నా చౌక్ నందు గురువులు పోరాటం చేపడుతూ సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. పాఠాలు బోధించే ఉపాధ్యాయులే వీధిన పడడంతో గిరిజన గురుకుల ఉపాధ్యాయులు, కళాశాలలో బోధన కుంటూ పడడంతో గిరి బిడ్డలకు చదువు అందక మధ్యలోనే మానేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి గుర్తు చేశారు. కొద్ది రోజులుగా విధులను బహిష్కరించి ఉపాధ్యాయులు సమ్మె నిర్వహిస్తున్న సంగతి కూటమి ప్రభుత్వానికి తెలుసు ఆయన ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అర్థం కావడం లేదన్నారు. ఆత్మకూరు మండలం బైరెడ్డి గూడెంలో గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో గిరిజన బాలికల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కర్నూలు జిల్లాలో శ్రీశైలం, బైర్లూటి, కర్నూల్ తుగ్గలి ఆలూరు ఆళ్లగడ్డ మహానంది పాణ్యం, పార్వతిపురం మన్యం జిల్లా ఐటిడిఏ, సీతంపేట ఐటిడిఏ, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, నెల్లూరు, మరిన్ని ఐ టి డి ఏ పరిధిలోని గురుకుల తదితర మండలాల్లోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసనకు మద్దతుగా 20 రోజుల నుంచి వాళ్లు సమ్మెలో పోరాటం చేస్తున్నారని, వారి మూలంగా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మా గిరిజన బిడ్డలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా 2022 పి ఆర్ సి ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి వారికి ప్రభుత్వం ఆదుకోవాలని, గిరి పుత్రులకు విద్యాబోధన అందించేందుకు మళ్లీ తిరిగి పాఠశాలలో బోధన చేపట్టేలా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.



# ఉమామి తబ్లిగే ఇజ్తెమా కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తాము





## -మంత్రి ఎన్.యం.డి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల జిల్లా జనవరి 7,8 ,9 వ తేదీల్లో ఆత్మకూరులో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమ ఏర్పాట్లను శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.యం.డి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు ముస్లిం మత పెద్దలు పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఆత్మకూరులో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమా కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఇస్తామాకు వచ్చే వారు పోలీస్ వారికి రెవెన్యూ వారికి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి అన్ని డిపార్ట్మెంట్ల వారికి సహకరించాలన్నారు ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేయాలని తెలిపారు అలాగే ఇస్తామాను జయప్రదం చేయాలని కోరారు గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో నన్నూరు టోల్ ప్లాజా దగ్గర కూడా ఇస్తామాను ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చంద్రబాబు నాయుడు ఇస్తామాకు 10 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు అప్పుడు అధికారుల సహకారంతో ఇస్తామను జయప్రదం చేయడం జరిగిందని అలాగే మరొకసారి నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఇస్తామాకు అవకాశం కల్పించడం ఆ అల్లా దయనే అని ఈ అవకాశాన్ని కూడా మనమందరం సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని కోరారు . అలాగే ఇస్తామాకు వచ్చేవారి కోసం నిర్వాహకులు కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా కమిటీ వారు అన్ని చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఇస్తామాకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డిపార్ట్మెంట్ల వారి సహకారంతో ముందుకెళ్లాలని కోరారు . కమిటీలను ఏర్పాటు చేసుకొని అందరి కోఆర్డినేషన్ తో పనులు చేసుకోవాలని కోరారు.ఇస్తామాకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే మాకు తెలియజేయాలని అలాగే ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు

ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా నియోజకవర్గంలో ఇస్తామాను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ఏర్పాట్లను , సౌకర్యాలను శరవేగంగా నిర్వహిస్తామన్నారు . ఇస్తామా ను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్ని డిపార్ట్మెంట్ కోఆర్డినేషన్ తో పనిచేయాలని తెలిపారు .ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అలాగే పార్కింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు అలాగే హెల్ప్ డిస్క్ ను కూడా ఏర్పాటు చేస్తామని ఏదైనా సహాయం కావాలంటే అక్కడ అడిగి తెలుసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పార్టీ సభ్యత్వాన్ని మరింత ముమ్మరం చేయండి

### పార్టీనేతలకు పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి పిలుపు



కర్నూలు పల్లె వెలుగు న్యూస్ ..తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు.. నారా చంద్రబాబునాయుడు తేది 26-10-2024న తెలుగుదేశంపార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ప్రారంభించారు. అదే విధంగా వారి అదేశానుసారం అన్ని జిల్లాలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభమైందనీ, ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గములలో పార్టీ మంత్రులు, శాసనసభ్యులు, ఇన్చార్జీలు సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో మొత్తం 1.35 ఒక లక్షా ముప్పైఐదు వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని తెలియజేవారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ కార్యక్రమం ఇంకా జిల్లాలో కొనసాగుతుందనీ తెలియజేశారు.

పార్టీ రాష్ట్ర మంత్రులు, నియోజకవర్గం శాసనసభ్యులు, పార్టీ ఇన్చార్జీలు, పార్లమెంట్ సభ్యులు, యం.యల్.సి.లు, రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, నగర పార్టీ కమిటీలు, అనుభంద కమిటీల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్చాబర్జలు, మీ మీ పరిధిలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని మరింత ముమ్మరంగా చేపట్టి జిల్లాను సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలోకి తీసుకొని వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలనీ పార్టీ క్యాడర్కు పిలుపునిచ్చారు.

# నగర పంచాయితీ సాధారణ సమావేశం.




బేతంచెర్ల నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ ). బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం నందు నగర పంచాయితీ వైస్ చైర్మన్ ఎస్. ఫర్వీన్ అధ్యక్షతన శుక్రవారం బేతంచెర్ల నగర సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యలో నగర పంచాయితీ సంబంధిత అధికారులు నగరాభివృద్ధికి సంభందించిన పలు పనులను వివరించి చెప్పడం జరిగింది నగరాభివృద్ధికి భవిష్యత్తులో పనులు చేయుట కొరకు వార్డు కౌన్సిలర్ల ఆమోదం తెలియ జేయండి అని కోరడం జరిగింది.సమావేశనికి హాజరైన కౌన్సిలర్లు పలు అంశాలు చర్చించి, అజెండా లో పొందుపరిచిన అంశాలపై ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో

కౌన్సిలర్లు ఇబ్రహీం, చింత నాగిరెడ్డి, బుగ్గన సుశీలమ్మ, ముబీనా, శకుంతలమ్మ,డి.హుసేనమ్మ, నంద్యాల కుమారి, విజయలక్ష్మి, నాగజ్యోతి, మహేశ్వరమ్మ, రామాంజనేయులు కోట్ల మధు, మధుకుమార్,రామ గోపాల్, నగర పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల పట్టణంలోని మెయిన్ బజార్, బైరుమల్ వీధుల్లో రోడ్ల విస్తరణ చేయండి

### -బి.సి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చింతలపల్లె సుధాకర రావ్



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల పట్టణంలో ఇరుకు రోడ్డైన బైరుమల్ వీధి, మెయిన్ బజార్ లలో రోడ్ల విస్తరణ చేసి, నంద్యాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని స్థానికమంత్రి ఈ విషయంలో శ్రద్ధ చూపితే విస్తరణ జరిగి తీరుతుందని అన్నారు.గాంధీ చౌక్ నుండి నూనె పల్లె వరకు రోడ్లవిస్తరణ జరిగి ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని, 95 శాతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే ఫుట్ బోర్డు -రోడ్లను ఆక్రమించి వ్యాపారాలను సాగిస్తున్నారని, కనుక మెయిన్ బజార్ బైరుమల్ వీధుల్లో జరిపే విస్తరణలో ఫుట్ బోర్డులు వేయవద్దని అన్నారు, ఈ విషయమై ఒక కౌన్సిలర్ మున్సిపల్ సమావేశంలో ప్రస్తావించడాన్ని బి.సి సమాఖ్య స్వాగతిస్తుందని చింతలపల్లె అన్నారు. స్థానిక మంత్రి ఫరూక్ ఈ ఒక్క పని చేస్తే వేలాది నంద్యాల ప్రజల మన్ననలను పొందిన వారవుతారని హితవు పలికారు... ఆరేళ్ల క్రితం ఈ రెండు రోడ్ల విస్తరణ ప్రతిపాదనలు వున్నను, రాజకీయ వత్తిళ్ల వల్ల ఆగిపోయిందని నంద్యాల ప్రజలకు తెలిసిన విషయమేనని, కనుక రోడ్ల విస్తరణకై మంత్రి ఫరూక్ నడుము బిగించాలని మంత్రి ఫరూక్ ను కోరడమైనది.

# విశ్వ హిందూ పరిషత్ హైందవ శంఖారావం

### - మండల హిందూ సమ్మేళనం.



బేతంచెర్ల నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల మండలం విశ్వహిందూ పరిషత్ఆధ్వర్యంలో మండల హిందూ సమ్మేళన కార్యక్రమం బేతంచర్ల పట్టణం లోని, శేషారెడ్డి హై స్కూల్ నందు డిసెంబర్ 1న ఆదివారం నిర్వహించబడునని మండల కన్వీనర్ కందగడ్డల రామ్మూర్తి శుక్రవారం తెలిపారు. కన్వీనర్ మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, హిందూ దేవాలయాలపై వందల సంవత్సరాల నుండి జరుగుతున్న దాడులు, నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. దేవాలయాలలో అన్యమతస్తుల నియమకం,దేవలయాల ఆస్తులు అన్యాక్రాంతం, ధార్మిక విశ్వాసాలకు అపహస్యం చేయడం లాంటిసంఘటనలతో రాజకీయాల ద్వారా, దేవలయాల శాఖ కలుషితమైందని స్పష్టమైందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని,నిర్వహణ బాధ్యతను హిందూ సమాజానికి పూర్తిగా అప్పగించాలంటూ లక్షలాది హిందూ బంధువులతో హైందవ శంఖారావం పేరిట భారీ బహిరంగ సభ 2025 జనవరి ఆదివారం నాడు విజయవాడ లో జరుగుతందని అన్నారు హిందూ సంఘటన శక్తిని నిరూపించే ఈ మహా ఉద్యమంలో, మన మండలంనుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాలిక చేయడం కోసం, డిసెంబర్ 1, 2024( ఆదివారం )హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది.కావున ప్రతి గ్రామం నుండి ఆదిక సంఖ్యలో హిందువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శిరివెళ్ళలో వాహనదారుల అవస్థలు

శిరివెళ్ళ ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడు??

బైకులు, ఆటోలు, గూడ్స్ వాహనాలు అన్ని రోడ్డుపైనే పార్కింగ్

వాహనదారుల ఇక్కట్లు అధికారులకు పట్టదా?

ఆక్రమణలు తొలగించేదెప్పుడు??

రోడ్డు వెడల్పు జరిగేదెప్పుడు??

ఏదైనా అనుకోని దుర్ఘటనలు జరిగి మనుషుల ప్రాణాలు పోతే ఎవరు బాధ్యులు.??

స్కూలు పిల్లలు, పెద్దలు, వృద్దులకు తీవ్ర ఇబ్బందులు



నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ తాలూకా, సిరివెళ్ల పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రంలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.

ప్రతి రోజూ ఉదయాన్నే స్కూలుకు వెళ్లే పిల్లల దగ్గరి నుంచి, పెద్దలు, వృద్ధులు స్త్రీలు ఎవరికైనా సరే రోడ్డుపై నడవాలంటే నరకమే. అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసి ఉండే వాహనాలు, బైకులు, ఆటోలు మరియు గూడ్స్ వాహనాలతో వాహనదారులకు కూడా నిత్య నరకప్రాయంగా శిరివెళ్ళ రహదారులు మారాయి. ముఖ్యంగా కటిక సెంటర్ వద్ద నుండి అటు హైస్కూల్ వరకు మరియు ఇటు శివాలయం మోరీ జంక్షన్ వరకు ఎటు చూసినా విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు రోడ్లను ఆక్రమించేసాయి. దీనికి తోడు కటిక సెంటర్, రుద్రవరం టర్నింగ్ పాయింట్ మరియు ఇతర కూడళ్ళలో తోపుడు బండ్లు, ఇతర ఫుట్ పాత్ వ్యాపారాలు యధేచ్ఛగా రోడ్డుపైనే ఉంచి మిగతా రోడ్డుని కూడా ఆక్రమించేసి వాహనాలు తిరిగేందుకు వీలు లేకుండా చేస్తున్నారు. దీనికితోడు కటిక సెంటర్ వద్ద ప్యాసింజర్ ఆటోలు, గూడ్స్ ఆటోలు ప్రతి నిత్యం రద్దీని పెంచుతూ, ట్రాఫిక్ కష్టాలు మరింత పెరగడానికి కారణం అవుతున్నాయి.

పొద్దున్నే స్కూలుకి వెళ్ళే చిన్న పిల్లల నుండి, ఆసుపత్రిలకు వచ్చే వృద్దులు పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతూ రోడ్లపై నడవాల్సిన దుస్థితి దాపురించింది. ఎటునుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక జనాలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఏదైనా ఉహించని ఘోరం జరిగి మనుషుల ప్రాణాలు పోతే ఎవరు బాద్యులు అని ప్రశ్నిస్తున్నారు. మరి ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎవరూ దీనిపై తగిన చర్యలు తీసుకోక పోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సై పీరయ్య గారు సంత మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యపై తగిన చర్య తీసుకోనడం ద్వారా కొంత మేర వాహన దారులకు మంచి జరిగిందని, కావున పోలీసు శాఖ వారు ఈ సమస్య పై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి నిత్యం రోజూ అడ్డగోలుగా వాహనాలను పార్కింగ్ చేసిన వారికి, రోడ్డుకు అడ్డంగా వ్యాపారాలు నిర్వహించే వారికి, ఆక్రమణదారులకు తగిన విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# ఉచిత సామూహిక బిల్వార్చాన



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పవిత్ర కార్తీకమాసం లో వచ్చే మాస శివరాత్రి కావున విశేష ఉచిత సామూహిక బిల్వార్చాన అశేష భక్తజనులు పాల్గొనగా స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయశర్మ అర్చకత్వంలో జరిగింది.

లోక కల్యాణం కోసం జరిగిన ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ మహాదేవుని ఆశీస్సులు పొందుతారు అని పాలకవర్గ సభ్యులు తెలిపారు..

కార్యక్రమ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు పాలకవర్గం వారు అందజేశారు.

# పక్కాగా సర్వే చేయండీ

కొత్తపల్లి:నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ గ్రామాలలో నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ (మైక్రో స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజస్) సర్వే ను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ మేరి సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని దుద్యాల, కొత్తపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు గాను 288 హోటల్స్, కిరాణం, జనరల్ స్టోర్స్ , మెడికల్, చీరలు, బియ్యం మిల్లులు, పురుగుల మందుల, వివిధ రకాల లి వ్యాపారస్తులు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకున్నారన్నారు. వారి పూర్తి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో సచివాలయ సిబ్బంది నమోదు చేయాలని సూచించారు. ఈసర్వే ప్రారంభం అయిందన్నారు. సిబ్బంది వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని సూచించారు.



# స్థలం ఉండి సొంతిల్లు లేనివారు పీఎంఏవై కొత్త ఇళ్లకు దరఖాస్తు చేసుకోండి : ఎమ్మెల్యే కోట్ల సూర్య

డోన్, పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :29 సొంతిల్లు లేని వారికి పీఎంఏవై అర్బన్-2.0 కింద కొత్తగా గృహాల మంజూ రుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని .

స్థలాలున్న వారికి పీఎంఏవై అర్బన్ కింద కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్రం రూ. లక్ష రూపాయలు మొత్తం 2.50 లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించనుంది.

పీఎంఏవై గ్రామీణ్ కింద గ్రామాలకు ఒక ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం చెల్లించనుంది. అర్హులు దరఖాస్తు ఫారంతోపాటు భార్య, భర్త ఇరు వురి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లతో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామాలకు త్వరగా మరియు పట్టణాలకు వచ్చే ఏడాది ఆమోదించబడునని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.



# నిర్మలమైన భక్తియే ముక్తికి త్రోవ

### -ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ నిర్మలమైన భక్తియే ముక్తికి త్రోవ అని, అటువంటి నిర్మలమైన భక్తిని అలవరచుకోవాలంటే సత్పురుషుల సాంగత్యం అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీఈశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతతో, చిన్నారులతో శ్రీ వేంకటేశ్వర స్వామి వేషధారణతో పురవీధుల గుండా అత్యంత కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, ఘోష్, ఆనక్ , శంఖు వాయిద్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, ఆలయ కమిటీ నిర్వాహకులు కంచి నరేశ్, రాం ప్రతాప్, సరస్వతి విద్యాపీఠం కోశాధికారి యం. రామాంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు బంగి నాగరాజు, శరశ్చంద్ర నాథ్ సింగ్, రవీంద్ర నాథ్ సింగ్, వి. అశోక్ కుమార్, కె.లక్ష్మీ రంగయ్య, శిషుమందిర్ ప్రధాన ఆచార్యులు డి. రామాంజనేయులు, సహ ప్రధానాచార్యులు యం.వాసు, ఆచార్యులు శ్రీనివాసులు, రమణయ్య, పార్వతి, సరిత, చెక్కభజన, కోలాటం భజన గురువు డి.టి.నాగేంద్రతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ముమ్మర తనిఖీలు





**-ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు**

**-అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు విస్తృత తనిఖీలు**

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో విస్తృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం ,పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది.పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు ,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు శాంతిభద్రతలపై భరోసా కల్పించారు.





# ఎమ్ఎస్ఎమ్ఇ సర్వేను వేగవంతం చేయాలి





**లోటుపాట్లకు తావివ్వకుండా సాగునీటి సంఘాల ఎన్నికలను నిర్వహించాలి**

**రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులన్నీ ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలి**

**పీజీఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువులోపు నాణ్యతతో పరిష్కరించాలి**

**ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు జరగాలి**

**ఇళ్ళ నిర్మాణాలు వేగంగా జరగాలి**

**గ్రామాల్లో తాగునీటి సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు,పల్లె వెలుగు న్యూస్ బ్యూరో ఎమ్ఎస్ఎమ్ఈ సర్వేను వేగవంతం చేసి వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటవ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ లను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ నుండి ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే, హౌసింగ్, ఉపాధి హామీ, పిజిఆర్ఎస్, రీసర్వే, తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే శుక్రవారం నుండి ప్రారంభం అయిందన్నారు.. ప్రభుత్వం ఈ అంశానికి నా ప్రాధాన్యత ఇస్తోందని, సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు..ఈ అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేసి పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను ఆదేశించారు.... ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే కి సంబంధించిన రోజువారీ పురోగతి నివేదికలు తనకు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.. సాగు నీటి సంఘాల ఎన్నికలను ఇలాంటి లోటుపాట్లు లేకుండా నియమ నిబంధనలు ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 5వ తేదిన నోటిఫికేషన్, డిసెంబర్ 8వ తేదిన ప్రాదేశిక నియోజకవర్గం (%వతీతీఓశీతీఋశ్రీ ఏశీఅర్ఓబవఅఏఎ%), వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు ఎన్నికలు ఉంటాయని, ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, రిజర్వ్ స్టాఫ్ ను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు,

రీ సర్వే కి సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం ద్వారా వచ్చిన 18 వేల అర్జీలను పిజిఆర్ఎస్ పోర్టల్ లో రిజిస్టర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. డిసెంబర్ 31 వ తేది నాటికి అర్జీలను అన్నిటినీ నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ లను ఆదేశించారు.. తహసీల్దార్లు గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించుకొని ఒక రోజు ముందు నోటీసు లు ఇచ్చి, గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు... హౌసింగ్ కి సంబంధించి పురోగతి చూపని 153 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు షో కాజ్ నోటీసులు జారీ చేశామన్నారు..వీరి వివరణ ల్లో సరైన కారణం లేకపోతే ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సస్పెండ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.. ఆప్షన్ త్రీ కి సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్లతో పిడి హౌసింగ్, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు సమావేశం ఏర్పాటు చేసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి, ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ 1,2 కు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేలా లబ్ధిదారులతో మాట్లాడాలన్నారు.. ఇళ్లను మొదలుపెట్టని వారికి నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చర్యలు తీసుకుంటామన్నారు.... ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు లక్ష్యాల్ని నిర్దేశించి రోజూ సమీక్షించాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు..

కోడుమూరు లో నిర్దేశించిన లక్ష్యాలు తక్కువ ఉన్నపటికీ పురోగతి సాధించడంలో చివరి స్థానంలో ఉందని, మంత్రాలయంలో కూడా తక్కువ పురోగతి ఉందని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. తుగ్గలి, ఎమ్మిగనూరు మండలాలు పనులు బాగా చేశారన్నారు.. ఎమ్మిగనూరు అర్బన్, వెల్దుర్తి, దేవనకొండ, హొళగుంద, నందవరం , కోసిగి, పెద్ద కడుబూరు, పత్తికొండ,ఆదోని, కల్లూరు, ఓర్వకల్లు తదితర మండలాల్లో కూడా పురోగతి లేదని, హొళగుంద మండలంలో ఇళ్ళ నిర్మాణాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున హొళగుంద అసిస్టెంట్ ఇంజనీర్ కు షో కాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..గత 3 వారాల నుండి స్టేజ్ కన్వర్షన్ లలో, ఇళ్ళు పూర్తి చేయడంలో జీరో పురోగతి చూపిన సచివాలయల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో కలెక్టర్ మాట్లాడారు.. పురోగతి చూపకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీగా ఉండకూడదని గత మూడు వారాలుగా చెప్తున్నప్పటికీ ఇంకా ఖాళీలు ఉన్నాయని, కలెక్టర్ ఆదోని, కౌతాలం, కోసిగి మండలాల ఎంపిడిఓ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు..పోస్ట్ లు ఖాళీగా పెట్టి పనులు కల్పించకుండా ఉన్నారని,పనులు కల్పించకపోతే కూలీలు ఏమవ్వాలని కలెక్టర్ ఎంపిడిఓ లపై అసంతృప్తి వ్యక్తం చేశారు.. .. కూలీలకు పనులు కల్పించడంలో ఆదోని మండలం 50 శాతం మాత్రమే లక్ష్యాలు సాధించారని కలెక్టర్ ఎంపిడిఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు..షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ లేవని ఎంపిడిఓ, ఉన్నాయని ఏపిడి చెప్పడంతో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పీడీ ని ఆదేశించారు.. పనులు కల్పించకపోతే ఏపిడి, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు..అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు జరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు..ఈ వారంలో కూలీలకు పనులు కల్పించడంలో ఆదోని,ఆలూరు, ఓర్వకల్లు, గోనేగండ్ల, నందవరం, తుగ్గలి మండలాలు కూడా వెనుకబడి ఉన్నాయని, పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి ఆదోని, కౌతాళం, పెద్ద కడబూరు, మంత్రాలయం, సి. బెలగల్ మండలాల్లో పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు..గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫిల్టర్ బెడ్స్, ఇతర సమస్యలను 15వ గ్రాంట్ నిధులు, జడ్పీ,మండల పరిషత్ నిధులతో వెంటనే మరమ్మతులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డిపీఓ ఆదేశించారు..ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటే, వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు..తీరా వేసవి కాలం వచ్చాక సమస్యలు ఉన్నాయని చెప్పకూడదన్నారు...వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఉండకూడదని, సమస్యలు ఏమైనా ఉంటే ఈ మధ్యలోనే పూర్తి చేయాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు..ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు సంబంధించి కర్నూలు జిల్లా పెన్షన్ పంపిణీలో వరుసగా 4 సార్లు విజయవంతంగా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పెన్షన్ దారులు ఆసుపత్రిలో ఉన్నపటికీ కూడా అక్కడికి వెళ్లి వారికి పెన్షన్ అందజేయడం చాలా అభినందించాల్సిన విషయమని, ఇందుకు కృషి చేసిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అదే విధంగా ఈ నెల కూడా పెన్షన్ పంపిణీ జరగాలని, పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉ.6గం.లకు ప్రారంభం కావాలన్నారు. పెన్షన్ పంపిణీ గురించి ముందుగానే పెన్షన్ దారులకు సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు.. పిజిఆర్ఎస్ కు సంబం ధించి వచ్చిన దరఖాస్తులు ఎట్ టు వ్యూ ఉండ కుండా,బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా చూసుకోవాలన్నారు.. అర్జీలకు సరైన రీతిలో స్పష్టంగా ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కేసులు రీ ఓపెన్ అయితే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ డివిజన్, మండల స్థాయి సిబ్బందిని ఆదేశించారు. సీఎం ఓ కు సంబంధించిన పిటిషన్లను డిసెం బర్ 10 లోపల పూర్తిగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశిం చారు..ఎన్పిసి లింకేజ్ మ్యాపింగ్ లలో కర్నూలు జిల్లా 24 వ స్థానంలో ఉందన్నారు. మంత్రాలయం, కౌతాళం, ఎమ్మి గనూరు, ఆదోని, కోసిగి మండలాలు తక్కువ శాతం పురోగతి సాధించారని, ఈ అంశంలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశిం చారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా, బి.నవ్య, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఇన్చార్జి హౌసింగ్ పీడీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## గోకులం షెడ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ.




నందికొట్కూరు నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల,అల్లూరు గ్రామాలలో సచివాలయాలను శుక్రవారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న గోకులం షెడ్ల నిర్మాణాలను మండల అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శర్మ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మరియు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు.

**మానవత్వం చాటుకున్న కర్నూలు టు టౌన్ పోలీసులు.**



కర్నూలు పల్లె వెలుగు న్యూస్ .కాటిన్యం వెనక కారుణ్యం , పోలీసులంటే దండించేవారు కాదు, దయాగుణం కలిగిన వారని కర్నూలు పోలీసులు నిరూపించారు .కర్నూలు పట్టణంలో అనాథ వృద్ధురాలు (80) అనారోగ్యంతో రైల్వేస్టేషన్ దగ్గర శుక్రవారం మృతి చెందింది. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ నాగరాజా రావు, పోలీసు సిబ్బంది అనాథ శవానికి అండగా నిలిచారు.ప్రజలకు సేవలు చేసేందుకే తామున్నామంటూ తన సిబ్బందితో కలిసి వృద్ధురాలి శవాన్ని శ్రీ గురుదత్త సద్గురుదత్త కృపాలయము, వైకుంఠ రథము వాహనంలో తీసుకెళ్ళారు.హిందూ సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

ఈ సంధర్బంగా కర్నూలు రెండవ పట్టణ పోలీసులను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రెండవ పట్టణ సిఐ నాగరాజా రావు , హెడ్ కానిస్టేబుల్స్ ఖాదర్, రసూల్ , పలువురు యువకులు ఉన్నారు.



## బాధితునికి సీఎం సహాయనిధి చెక్కు ను అందజేసిన ఎమ్మెల్యే.




నందికొట్కూరు నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ అల్లూరు గ్రామానికి చెందిన అల్లంపూర్ మధుసూదన్ నాయుడు కు సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన 38727/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్య అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న లక్ష్మయ్య టిడిపి నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్ లో నేటి నుంచే మరో బంపర్ సేల్

**అమెజాన్ లో బ్లాక్ ఫ్రైడే సేల్**

**నవంబరు 29 నుంచి డిసెంబరు 2 వరకు డిస్కౌంట్ సేల్**

**పలు బ్యాంకుల క్రెడిట్ కార్డులపై 10 శాతం వరకు డిస్కౌంట్**

ప్రముఖ ఈ-కామర్స్ పోర్టల్ అమెజాన్ లో మరో బంపర్ సేల్ కు తెరలేచింది. నేటి (నవంబరు 29) నుంచి డిసెంబరు 2 వరకు బ్లాక్ ఫ్రైడే సేల్ నిర్వహిస్తున్నారు. పలు బ్రాండెడ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై తగ్గింపు ధరలు ప్రకటించారు.

మొబైల్ ఫోన్లు, టీవీలు, ల్యాప్ టాప్ లు, ఫ్యాషన్ ఉపకరణాలపై ఆఫర్లు ఇస్తున్నారు. హెచ్ డీఎఫ్ సీ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభిస్తుండగా... ఐసీఐసీఐ క్రెడిట్ కార్డుపై 5 శాతం డిస్కౌంట్ లభిస్తోంది.

# ఆత్మకూరులో ఇజ్ తెమా జరగడం శుభపరిణామం,







**రాజకీయాలకు అతీతంగా దైవ కార్యక్రమాలు జరగాలి,**

**రాష్ట్రస్థాయిలో ఇజ్ తెమా జరగడం సంతోషం,**

**సమస్యలు తలెత్తకుండా ఇజ్ తెమాజయప్రదం చేయాలి,**

**ప్రభుత్వం తరఫున అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం,**

**అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సహకరించాలి,**

**జనవరి 7 8 9 తేదీలలో జరిగే ఇజ్ తెమా బాధ్యతగా జయప్రదం చేయండి,**

**సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలి,**

**వాలంటరీ వ్యవస్థతో ఇజ్ తెమా సక్రమంగా నిర్వహించాలి,**

**ఇజ్ తెమాజరిగే ప్రాంతాన్ని పన్నులను పరిశీలించిన మంత్రి,ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు,**

ఆత్మకూరు నవంబర్ 29 పల్లె వెలుగుశ్రీశైలం నియోజకవర్గం కేంద్రం ఆత్మకూరు పట్టణంలో ఉమామి తబ్లిగ్ ఇజ్ తెమా జరగడం శుభపరిణామమని ఇది ఆత్మకూర్ ప్రాంత ప్రజలపై అల్లాకు ఉన్న దయ్యే అని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి, ఫారుక్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆదిరాజ్ సింగ్ లు అన్నారు, శుక్రవారం పట్టణ శివారులోని దోర్నాల రోడ్డులో జరిగేఇజ్ తెమా జరుగు స్థలాన్ని పనులను మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్,ఎస్పీలు, పరిశీలించారు, ఈ సందర్భంగా మంత్రి ఫారుక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత అల్లా దయవల్ల మొదటిసారిగా రాష్ట్రంలో ఇజ్ తెమా జరగడం సంతోషంగా ఉందన్నారు, ఇదివరకే కర్నూలు లోఇజ్ తెమానూ నిర్వహించడం జరిగిందని ముస్లిం సోదరులంతా సహకరికి ఈ కార్యక్రమం జయప్రదం చేశారన్నారు, అల్లా దయతో ఆత్మకూరు పట్టణంలో జరిగే

ఇజ్ తెమానూ కూడా ముస్లిం సోదరులు ఐకమత్యం సమన్వయంతో జయప్రదం చేయాలని అన్నారు, ప్రభుత్వం నుంచి అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యేతో కలిసి ప్రభుత్వంతో చర్చిస్తామనిఅన్నారు,అనంతరం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు లో ఇజ్ తెమాజరగడంశుభసూచికమని అన్నారు, నియోజకవర్గంపై అల్లాదయ ఉండటం వల్లే ఇజ్ తెమా ఇక్కడ జరుగుతుందని తన నేతృత్వంలో దైవ కార్యక్రమాలు జరగడం సంతోషంగా ఉందన్నారు, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో దైవ కార్యక్రమాలు జరిగేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు, ప్రభుత్వ నుంచి రావాల్సిన అన్ని వసతులు కల్పించేందుకు శక్తివంచన లేకుండాకృషి చేస్తానని ప్రభుత్వం తరఫునఇజ్ తెమా మంత్రి ఆధ్వర్యంలో కోటిన్నర రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు,ఇజ్ తెమాలో వచ్చే మెసేజ్ అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి ఉండేలా ఉండాలని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు, ముస్లిం సోదరులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు,ఇజ్ తెమా లాంటి దైవ కార్యం నా నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో జరగడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సహకరిస్తానని అన్నారు, అలాగే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆదిరాజ్ సింగ్ లు మాట్లాడుతూ కట్టదిట్టమైన ఏర్పాట్లు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాఇజ్ తెమా జరపాలని ముస్లిం సోదరులకుసూచించారు,అన్ని శాఖల అధికారుల నుంచి పూర్తి సహకారం అందుతుందని అధికారులు ఇజ్ తెమా జరిగే మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటారని అన్నారు, ప్రతి ఒక్కరు రెవిన్యూ,విద్యుత్, పోలీస్, ఇతర శాఖల అధికారులకు పూర్తి సహకారం అందించిఇజ్ తెమా కార్యక్రమం జయప్రదం అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, ముస్లిం మత పెద్దలు ఆత్మకూరు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## నిలిచిపోయిన డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు.. కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి:సిపిఎం.





నందికొట్కూరు / ప్రాతకోట నవంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ పగిడ్యాల మండల పరిధిలోని పడమర ప్రాతకోట గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ఆగిపోవడం వల్ల పలు వీధులు చెత్త చెదారంతో, వాటి నుండి వెలువడే దుర్వాసనతో ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే నిలిచిపోయిన డంపింగ్ యా నిర్మాణ పనులు వేగవంతం చేసి సదర్ గుత్తేదారుడుపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ ఫకీర్ సాహెబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పగిడ్యాల మండల పరిధిలోని పడమర ప్రాతకోట గ్రామంలో నిలిచిపోయిన డంపింగ్ యార్డ్ ను సిపిఎం నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పకీర్ సాహెబ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామంలోని తడి పొడి చెత్తను సేకరించి, డంప్ యాడ్ లో సేంద్రియ ఎరువులకు ఉపయోగించే విధంగా డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం దాదాపు పదిలక్షల మంజూరైనట్టు తెలిపారు. డంపింగ్ యార్డ్ నిర్మించాల్సిన గుత్తేదారుడు మధ్యలోనే వదిలి వేస్తూ నిర్లక్ష్యం చేయడంపై ప్రభుత్వ అధికారులు విచారణ చేపట్టాలన్నారు. తడి పొడి చెత్త సేకరణ లేకపోవడం వల్ల వీధులు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యాన్ని కి నిదర్శనమని వారు మండిపడ్డారు. నిర్లక్ష్యం వహిస్తూ మధ్యలోనే నిర్మాణ పనులు ఆపేసిన గుత్తేదారుని పై మరియు పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి పై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుంకన్న, శివకుమార్, జిలాని, లక్ష్మీదేవి, మా సుంబి, వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 68వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు, సిల్వర్ పతకాలు సాధించిన క్రీడాకారులు




పల్లె వెలుగు నవంబర్ :29 అనంతపురం జిల్లాలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు, సిల్వర్ పతకాలు సాధించి డిసెంబర్ 11నుండి 17వరకు పంజాబ్ రాష్ట్రంలోని లూదియన లొ జరగబోవు జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొనబోతున్న క్రీడాకారులు తన్విరెడ్డి,సాత్విరెడ్డి,లను కర్నూల్ విద్యాశాఖ అధికారి సామ్యూల్ పాల్ తన కార్యాలయంలొ పతకాలతో సత్కరించారని కరాటే మాస్టర్ రమణ తెలిపారు. ఈ కార్యక్రమం లొ కర్నూల్ జిల్లా ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ గిడ్డియ్య కర్నూల్ జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ , కరాటే మాస్టర్స్ ఫయాజ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ సంఘం కార్తీక వనభోజన మహోత్సవం..



బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండపై వెలసిన హట్టి మునిస్వామి దేవస్థానంలో శుక్రవారం ఈడిగ (గౌడ) కులస్తుల కార్తీక వనభజన మహోత్సవం అత్యంత వైభవంగా-జరిగింది. మండల స్థాయిలో జరిగిన ఈ వనమహోత్సవ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఈడిగ తిరుపాల్ గౌడ్, ఈడిగ వెంకటరమణ (దేవుడు) ప్రధానోపాధ్యాయులు హరినాథ్ గౌడ్ ల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ముందుగా సామూహిక గోమాత పూజ, కులదేవత రేణుకా ఎల్లమాంబకు విగ్రహనికి కుంకుమార్చన , పుష్పార్చన, కులస్తుల పరిచయ కార్యక్రమం, వక్తలచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గౌడ కులు హాజరై హాజరయ్యారు. ఈ సందర్భంగా దొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బనగానపల్లి రవలకొండపై రేణుక ఎల్లమ్మ దేవస్థానం నిర్మాణానికి తాను సొంతంగా 26 సెంట్లు స్థలాన్ని కేటాయించానని అన్నారు. ఈ దేవస్థానం నిర్మాణానికి గౌడ సంఘీయులు ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం చేయాలని ఆయన కోరారు.

## భూ నిర్వాసితులపై విచారణ



కొత్తపల్లి: నవంబర్ 29 పల్లె వెలుగు . శ్రీశైలం జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు ఇంతవరకు ఇంకా నష్టపరిహారం తీసుకోని భూ నిర్వాసితు రైతుల భూవివరాలపై హంద్రీనివా సృజల స్రవంతి కర్నూలు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్ శుక్రవారం తహసీల్దార్ ఉమారాణితో కలసి మండలంలోని కొక్కెరంచ గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 1978 సంవత్సరంలో శ్రీశైలం జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయి ఇంతవరకు పరిహారం తీసుకోని రైతుల వివరాలు సేకరించామన్నారు. లోక్ అధాలతో వీరు ఎందుకు పరిహారం తీసుకోలేదన్న విషయమై విచారణ చేయాలన్న ఉన్నతాధికారులతో ఆదేశాలతో విచారణ చేపట్టామన్నారు. మండలంలో 150 మంది ఇంతవరకు భూములు కోల్పోయినా పరిహారం తీసుకోలేదన్నారు. అందులో కొక్కెరంచ గ్రామం నుంచి 10 మంది రైతులు ఉన్నారన్నారు. వారి భూ వివరాలపై విచారణ చేశామన్నారు. వీరు ఆ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు చూపిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఇంతవరకు ఎందుకు పరిహారం తీసుకోలేదు అన్న విషయాలపై ఆరా తీశామన్నారు. పరిహారం తీసుకోని రైతుల కుటుంబ సభ్యులు పూర్తి వివరాలతో అధికారులను సంప్రదిస్తే ప్రభుత్వంనుంచి నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విచారణలో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా లక్ష బిల్వార్చన





మహానంది నవంబరు 29 పల్లె వెలుగు

మహానంది క్షేత్రంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఈఓ ఎన్.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ,శాంతారామ్ బట్,హనుమంతు శర్మ,ఆంజనేయ శర్మ,ఋత్వికులు పూజా దాతలు డా.గడ్డం రామకృష్ణారెడ్డి,విజయకుమారి దంపతులు,వారి కుటుంబ సభ్యులచే గోపూజ,గణపతి పూజ,పుణ్యాహవచనం,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,చండీ హోవనము,అష్టోత్తరశంఖపూజ,లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను వీక్షించారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి,అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,ఆలయ పర్యవేక్షకుడు శశిధర్ రెడ్డి,దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## ఎన్.పిఎస్.ఎస్ యాప్ ద్వారా రబి పంట నమోదు పరిశీలన

వెలుగోడు నవంబర్ 29 పల్లె వెలుగు .వెలుగోడు మండలంలోని వెలుగోడు గ్రామంలో రబి పంట నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఏడి ఆంజనేయ ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన రైతులు పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలని, పంట నమోదు యొక్క ఉపయోగాలను రైతులకు వివరించారు. రబీలో సాగు చేసే మినుము మొక్కజొన్న వరి ఇతర పంటలకు పంట బీమా ప్రీమియం చెల్లించి రైతులు ప్రతికూలమైన వాతావరణ పరిస్థితుల్లో రక్షణగా ఉంటుందని తెలిపారు. పంట బీమా చేసుకోవడానికి డిసెంబర్ 15 ఆఖరి తేదీ ,వరికి డిసెంబర్ 31 తేది అని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎన్ పి ఎస్ ఎస్ నేషనల్ పెస్ట్ సర్వేలన్స్ సిస్టం ఆఫ్ పనితీరును ఏడి ఆంజనేయ పరిశీలించారు. ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా వ్యవసాయ శాఖ వారు పైరులు ఆశించిన పురుగులు మరియు తెగుళ్లను యాప్ ద్వారా నమోదు చేస్తే ఆ గ్రామ ప్రజలకు పంటలను ఆశించిన పురుగు మరియు తెగుళ్లపైన యాజమాన్య పద్ధతులను రైతులకు అందుతాయని తెలిపారు. రైతు సేవా సిబ్బంది త్వరగా పంట నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏడి ఆంజనేయ ఏవో పవన్ కుమార్ అంజిత్ కుమార్ రెడ్డి సుధారాణి రైతు సేవ కేంద్రం సిబ్బంది రామకృష్ణ వెంకట శివ నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.



## సిరివెళ్లమండలం విశ్వహిందూ పరిషత్ఆధ్వర్యంలో మండల హిందూ సమ్మేళన కార్యక్రమం

సిరివెళ్ల మండలంలోని గంగవరం గ్రామంలో గల వేణుగోపాలస్వామి ఆలయం నందుడిసెంబర్ 1న ఆదివారం హిందూ సమ్మేళనం నిర్వహించబడునని విశ్వహిందూ పరిషత్ సిరివెళ్లప్రఖండ సహా కార్యదర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ, హిందూ దేవాలయాలపై వందల సంవత్సరాల నుండి జరుగుతున్న దాడులు, నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. దేవాలయాలలో అన్యమతస్తుల నియమకం,దేవలయాల ఆస్తులు అన్యాక్రాంతం, ధార్మిక విశ్వాసాలకు అపహస్యం చేయడం లాంటిసంఘటనలతో రాజకీయాల ద్వారా,దేవలయాల శాఖ కలుషితమైందని స్పష్టమైందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని,నిర్వహణ బాధ్యతను హిందూ సమాజానికి పూర్తిగా అప్పగించాలంటూ లక్షలాది హిందూ బంధువులతో హైందవ శంఖారావం పేరిట భారీ బహిరంగ సభ 2025 జనవరి ఆదివారం నాడు విజయవాడ లో జరుగుతందని అన్నారు హిందూ సంఘటన శక్తిని నిరూపించే ఈ మహా ఉద్యమంలో, మన మండలంనుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాలిక చేయడం కోసం, డిసెంబర్ 1, 2024( ఆదివారం )హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది.కావున ప్రతి గ్రామం నుండి ఆదిక సంఖ్యలో హిందువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. అదేవిధంగా గంగవరం గ్రామంలో మధ్యాహ్నం వేణుగోపాల ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని మరియు అదేవిధంగా సిరివెళ్ల లోని శివాలయం నందు సాయంత్రం 5 గంటల నుండి ఏడు గంటల వరకు హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.



## శ్రీ కోట వీరభద్ర స్వామి కి వైభవంగా ఉంజల సేవ వేడుక.

నందికొట్కూర్ నవంబర్ 29 పల్లె వెలుగు నందికొట్కూరు పట్టణంలోని శ్రీ కోట వీరభద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం మొట్టమొదటిసారిగా వీరశైవుల ఆధ్వర్యంలో వీరభద్ర స్వామికి సహస్ర దీపాలంకరణ సేవ మరియు గుంజల సేవ నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర శైవులు మరియు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఈశ్వరునికి విశేషంగా భస్మాభిషేకం మరియు నంది కోలా సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతినిస్తూ ప్రసాద వితరణ చేపట్టారు.



# తెలంగాణ సాధనకు బాటవేసిన కేసీఆర్ దీక్ష

మన కళ్ళతో మనం చూసిన ఉద్యమం స్వరాష్ట్ర ఉద్యమం. దీన్ని కనికట్టు చేసి కథలల్లి వక్రీకరించలేరు. 'కేసీఆర్ సచ్చుడో ...తెలంగాణ వచ్చుడో' అన్నది ఉద్యమ ట్యాగ్ లైన్. ముంబయ్, బొగ్గుబాయ్, దుబాయ్ వలస బతుకులు తెలంగాణ కన్నీటి గాథలు. నీళ్ళు లేని ఊళ్ళు, నెర్రలు బాసిన నేలలే తెలంగాణ చిత్రపటమైంది. నీళ్ళు, నిధులు, కొలువులు తెలంగాణ అస్తిత్వ జెండా. తీరొక్క తీరుగా ఉద్యమం మలుపులు తిరుగుతున్నా పట్టీ పట్టనట్లు నటించిన కుట్రాజకీయ పార్టీలను చరిత్ర మరిచిపోదు. తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు గెలవాలంటే ఇక ఆమరణ నిరాహారదీక్ష తప్పదని గాంధేయ మార్గంలో చివరి పోరుకు శ్రీకారం చుట్టారు కల్వకుంట్ల చంద్రశేఖరరావు. నా మరణమైనా ఉద్యమ కదలికై ఉప్పొంగాలే, నా ఆమరణ దీక్ష ఉద్యమ ప్రాణం కావాలేనన్న దీక్షతో కదిలిన ఉద్యమకారుడు కేసీఆర్. ఆ బక్కమనిషి ఒంటి ప్రాణంతో ఎత్తిన పిడికిలితో ఆ 11 రోజులు తెలంగాణ ఉక్కిరి బిక్కిరైంది. స్వరాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పింది. కేంద్రం తలకిందులైంది. 1956కు ముందు నుంచి 2014 జూన్ 2 తెలంగాణ అవతరణ వరకు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలపై జరగని కుట్రలు లేవు. ఆధిపత్య రాజకీయాల కుట్ర పూరిత రాజకీయాలతో 1969 ఉద్యమం నెత్తుటిమయమైంది. పెద్దమనుషుల ఒప్పందాలు ఉల్లంఘనలు అయినాయి. ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణిచివేసి తెలంగాణ అస్తిత్వం గొంతు నులిమిన కుట్రపూరిత రాజకీయాలను తుత్తునియలు చేసే మహాశక్తి కేసీఆర్ రూపంలో రాజకీయ ప్రక్రియగా తెలంగాణ ఉద్యమ జెండాను ఎత్తింది. 1956 తర్వాత పెరిగిన అసమానతలు, నీళ్ళు లేక భూములు ఎండిపోవటాలు, తెలంగాణకు నిధులు కేటాయించని ఆధిపత్య పాలనలు, ఆర్థికంతో పాటు సామాజిక సాంస్కృతిక ఆధిపత్యాలు, పెద్దమనుష్యుల ఒప్పందాల ఉల్లంఘనలు కేసీఆర్ చేపట్టిన ఉద్యమానికి ప్రాణాలయ్యాయి. 1950 నుంచి 2001 వరకు ఆధిపత్యం కింద నలిగిపోయిన తెలంగాణను రాజకీయ ప్రక్రియ ద్వారా కేసీఆర్ తట్టి లేపారు. 1960 దశకం తర్వాత సినిమా రంగం, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, ప్రైవేట్ విద్య, కార్పోరేట్ ఆసుపత్రులు, రవాణా రంగాలు తెలంగాణలో తీవ్ర ప్రాంతీయ అసమానతలకు దారితీశాయి. 1950లో నాన్ ముల్కీ గోబ్యాక్‌గా ఎగిసిన ఉద్యమం ఆత్మగౌరవ తెలంగాణ ఉద్యమమైంది. కాని దాన్ని అణిచివేశారు. 1969-%-%71 సంవత్సరాల్లో నెత్తుటేర్లలో ముంచారు.

1990 దశకంలో తెలంగాణ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలు పూర్తిగా ఆధిపత్య రాజకీయాల చేతుల్లోకి పోయాయి. ఈ దశకంలోనే తెలంగాణ సమస్యలు ప్రధానాంశాలుగా ముందుకొచ్చాయి. ఈ చారిత్రక సందర్భంలోనే 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ నేతృత్వంలో టీఆర్ఎస్ ఏర్పడింది. కేసీఆర్ ఉద్యమ వ్యాప్తి విస్తృతంగా చేశారు. ఉద్యోగుల సమ్మెలు, విద్యాలయాలు కదనరంగాలుగా మారాయి. ప్రజాసంఘాలు తమ పాత్ర పోషించాయి. కేసీఆర్ రాజకీయ ప్రక్రియ ద్వారా దేశంలో 36 రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టారు. ఆధిపత్యవాద రాజకీయ పార్టీల చేత జై తెలంగాణ అనిపించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న ఆకాంక్షలను మలిదశ ఉద్యమంలో రగిలించిన మహాశక్తిగా కేసీఆర్ నిలిచారు. నీళ్ళు నిధులు ఉద్యోగాల్లో జరిగిన దగాను చెప్పటమే గాక, తెలంగాణ ఆటపాట మాటలను ఎంత నిర్లక్ష్యం చేశారో కేసీఆర్ విప్పి చెప్పారు. తన నేలపై భాషా సంస్కృతులపై జరుగుతున్నదాడిని తిప్పికొడుతూ ఉద్యమం కన్నెర్ర జేసింది.

టీఆర్ఎస్ రాజకీయ ప్రక్రియ నేతృత్వంలో ఈ నేల మీద ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకురావటంలో కేసీఆర్ ఎత్తుగడలు, చొరవ, వ్యూహాలు, ప్రతివ్యూహాలు సామాన్యమైనవి కావు. ఉద్యమబలాన్నంతా రాజకీయ ప్రక్రియగా మలిచి కేంద్రంపై ఒత్తిడి తేవటానికి టీఆర్ఎస్ బలమైన సాధనంగా పనిచేసింది. తెలంగాణ ప్రజల్లో ఉన్న పౌరుషాన్ని మండించటంలో కేసీఆర్ అగ్గిమంటై నిలిచారు. తెలంగాణ మహోన్నత సంకల్పాన్ని గాంధేయ మార్గంలో రాజకీయ ప్రక్రియగా మలిచి దాన్ని లక్షలాది ప్రజల సింహగర్జనగా, జనఘోషగా కేసీఆర్ మార్చగలిగారు. ఇదే టీఆర్ఎస్ బలానికి నిదర్శనంగా నిలిచింది. కేసీఆర్ అన్నికోణాల నుంచి ఉద్యమాన్ని రగిలించి



ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. 2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులు కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మొత్తం తెలంగాణ సమాజాన్ని కదిలించింది. 29న సిద్దిపేటలో ఆమరణ దీక్షను అడ్డుకుని అరెస్టు చేయటంతో తెలంగాణ అట్టుడికిపోయింది. కేంద్రం కదిలిపోయింది. కేసీఆర్ తన మాటల్ని తూటాలుగా మార్చాడు. ప్రజా ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమ ప్రక్రియగా మలిచాడు. అమరుల త్యాగాలతో తెలంగాణ తల్లడిల్లుతుంటే కేసీఆర్ తన ఆమరణ నిరాహారదీక్షతో కేంద్రం కళ్ళు తెరిపించాడు. 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం అన్న ప్రకటన తెప్పించగలిగిన ధీశాలి, శక్తిమంతుడు కేసీఆర్. తెలంగాణ ప్రజలంతా ఏదైతే కోరుతున్నారో దానికి టీఆర్ఎస్‌ను నాలుకగా మలిచిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోతారు. తెలంగాణ చరిత్ర సామాజిక, భౌగోళిక, ఆర్థిక రాజకీయ పరిస్థితుల పట్ల ఆయనకు ఉన్న పరిజ్ఞానం అపారం. గొప్ప బుద్ధికుశలత, ఆలోచనలు, సైద్ధాంతిక అవగాహనతో పాటు ఆధునిక రాజకీయాలలో ఆయన అవగాహన లోతైనది. తెలంగాణపై గంటలు గంటలు మాట్లాడగల వాగ్ధాటి ఆయనకు పెట్టని ఆభరణం. ఉద్యమం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రం రావాలన్న సత్యాగ్రహి కేసీఆర్. తెలంగాణ రాష్ట్ర సాధన అన్న నిబద్ధత నిమగ్నతలతో నిండిన మహోద్యమ స్వరూపం కేసీఆర్. చరిత్రలో కేసీఆర్ లాంటి నాయకులు అరుదుగా కన్పిస్తారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వెలుగోడు నవంబర్ 29 పల్లె వెలుగు** వెలుగోడు పట్టణం నందు శ్రీ గౌరవనీయులైన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సిపి నగర్ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన తెదేపా నాయకులు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, యూనిట్ ఇంచార్జ్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, టిడిపి సోషల్ మీడియా నాయకులు, హుస్సేన్ సాహెబ్, ఐ టీడీపీ సభ్యులు ముజీబ్, మనోహర్, మస్తాన్, పీర్ భాష తదితరులు పాల్గొన్నారు

ఇప్పటికి వెలుగోడు పట్టణం నందు 2100 సభ్యత అయినవి ...ఖ



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆత్మకూరు నవంబర్29పల్లె వెలుగు** రోడ్డు ప్రమాదంలోవ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తేమండలపరిధిలోని కరివేన గ్రామ శివారులో ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిళ్లు ,ఢీకొట్టుకోవడంతో నందికుంట గ్రామానికి చెందిన శ్రీనివాసులు ( 35 ) మృతి చెందాడు మరో బైక్ కు చెందిన వ్యక్తి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# అనుసంధానానికున్న అడ్డంకులు సీఎంకు వివరించారా?

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జల వనరుల శాఖలో కదలిక వచ్చింది. పైగా మొన్నటి బడ్జెట్‌లో మెట్ట ప్రాంతాల్లోని పెండింగ్ ప్రాజెక్టులకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి బాగానే నిధులు కేటాయించారు. వాస్తవం చెప్పాలంటే కొన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యయం చేయడం కుదరదు. ఉదాహరణకు%-% గాలేరు నగరి సుజల స్రవంతికి రూ.2438.84కోట్లు కేటాయించారు. కాని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నాలుగైదు నెలల్లో ఈ నిధులు వ్యయం చేయలేరు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి గోదావరి %-% కృష్ణ %-% పెన్నా నదుల అనుసంధానాన్ని తెరపైకి తెచ్చి దానిపై దృష్టి సారిస్తున్నారు. ఒక విధంగా ఈ అనుసంధానం రాష్ట్రానికి అవసరం కూడా. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ అనుసంధానానికి పలు అడ్డంకులు తప్పవేమో.

ఆ మాట కొస్తే ఈ అనుసంధానానికే కాదు, రాయలసీమలో కొన్ని పథకాలకు, ఉత్తరాంధ్రలో వంశధార %-% నాగావళి నదుల అనుసంధానికి అంతర్ రాష్ట్ర జల వివాదం అడ్డంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యంగా అంతర్ రాష్ట్ర జల వివాదాల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. ఇవన్నీ అటుంచి కేంద్ర ప్రభుత్వం గోదావరి %-% కావేరి అనుసంధానం గురించి పట్టువదలని విక్రమార్కుడులా కొన్నేళ్లుగా వ్యవహరిస్తోంది. ఈ మధ్య రాష్ట్ర జల వనరుల శాఖపై సమీక్షా సమావేశాలు జరిగినప్పుడు అంతర్ రాష్ట్ర జల వివాదాల విషయం గాని, గోదావరి %-% కావేరి నదుల అనుసంధానం గాని ప్రస్తావనకు రాలేదు. రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చారో లేదో తెలియదు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి %-% కావేరి అనుసంధానం అంశంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి ముందుగా తేలితేనే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుబడుతున్న గోదావరి %-% కృష్ణ %-% పెన్నా అనుసంధానంపై ముందుకు వెళ్లేందుకు వీలు కలుగుతుంది. పైగా ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ్‌ను కలిసి రాష్ట్రం ప్రతిపాదిస్తున్న అనుసంధానానికి ఆర్థిక సాయం అభ్యర్థించారంటే గోదావరి %-% కావేరి అనుసంధానం అంశంపై ఏ వైఖరి తీసుకొంటారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ గోదావరి %-% కావేరి అనుసంధానాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ అడ్డు పడకుండా ఉంటే ఎప్పుడో జరిగిపోయేది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సవాలక్ష షరతులు పెడుతోంది. పైగా ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఉన్నా తన వాటా నీళ్లు ఇచ్చేందుకు అడ్డు చెబుతోంది. ముమ్ముందు ఏం జరుగుతుందన్నది పక్కన పెడితే గోదావరిలో రెండు తెలుగు రాష్ట్రాల వాటాలు ఇంకా తేలలేదు. తెలంగాణ అడ్డగోలుగా వాదిస్తోంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1480 టీఎంసీల్లో తమ వాటా 967.94 టీఎంసీలనీ, ఆంధ్రప్రదేశ్ వాటా కేవలం 530 టీఎంసీలనీ తెలంగాణ వాదన. ఇటీవల జరిగిన గోదావరి యాజమాన్య బోర్డు సమావేశంలో సీతమ్మ సాగర్ డీపీఆర్‌ను తెలంగాణ సమర్పించినపుడు ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్లు నికర జలాలు లేవని అభ్యంతరం చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ వాటా 530 టీఎంసీలేనని తెగేసి చెప్పారు. అయిదేళ్లు అధికారంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి కేసీఆర్ ఏం చెబితే దానికి తలూపడంతో సరిపెట్టారు. ఫలితంగా కృష్ణా నదీ జలాలు తిరిగి పంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పడి తెలంగాణ రొట్టె విరిగి నేతిలో పడింది. అదే సమయంలో కనీసం గోదావరి జలాల వాటా విషయం గట్టిగా పట్టించుకోకపోవడంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఇబ్బందిపడవలసి వస్తోంది కేసీఆర్ తన హయాంలో గోదావరిపై పలు ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ఇప్పుడు అవన్నీ చకచకా నిర్మాణం సాగితే, ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి ఒక్క పోలవరం తప్ప మరే పథకమూ నిర్మాణంలో లేదు. అదే జరిగితే కేవలం వరద జలాలపై ఆధారపడి గోదావరి %-% పెన్నా అనుసంధానం చేపట్టాల్సి ఉంటుంది. కాగా మొన్న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మరో ప్రతిపాదన చేసినట్లు వార్తలు వచ్చాయి. కృష్ణా నదికి వరద వచ్చే సమయంలో ఆ నీటిని ముందుగా తరలించే విధంగా ప్రణాళిక వుండాలని, కృష్ణలో వరద లేని రోజుల్లో గోదావరి జలాలు తరలించే విధంగా రూపకల్పన చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. కృష్ణలో వరద ఉన్న రోజుల్లో వినియోగించే జలాలు కూడా ఆంధ్రప్రదేశ్ వాటాలో వేయాలని తెలంగాణ వాదిస్తోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదలై సముద్రంలో కలిసే సమయంలో వాడుకొనే నీళ్లు తమ వాటాలో వద్దని ఆంధ్రప్రదేశ్ కోరుతున్నా తెలంగాణ పట్టించుకోవడం లేదు. కృష్ణా యాజమాన్య బోర్డు కేవలం మేక చన్నుగా మిగిలిపోయింది. కృష్ణా వరద జలాలకే కాకుండా గోదావరి వరద జలాలకూ తెలంగాణ మోకాలడ్డుతున్న అంశం రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారా?

జగన్మోహన్‌రెడ్డి తన హయాంలో కేసీఆర్ నిర్దేశంలో అంతర్ రాష్ట్ర జల వివాదాలు నడిపేవారు. జగన్మోహన్‌రెడ్డికి ఎవరూ చెప్పేందుకు సాహసించేవారు కాదు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు అలా కాదు కదా? ముమ్ముందు ఎదురు కానున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి ఇంజనీరింగ్ అధికారులు తేవలసి ఉంది. కృష్ణ ఆయకట్టుకు రెండు వైపుల నుంచీ నీటి సరఫరా వుంటే వాళ్ల దృష్టిలో గోదావరి జలాలు





అవి ఏ నీరైనా కృష్ణ ఆయకట్టుకు వస్తే కృష్ణలో మిగులు నీళ్లు తమకు కేటాయించాలనే డిమాండ్‌తోనే ట్రిబ్యునల్ ఏర్పాటు సాధించారు. ప్రధానంగా ఈ డిమాండ్‌తోనే ట్రిబ్యునల్‌లో తెలంగాణ వాదిస్తోంది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే లోపు ఈ అనుసంధానం ఎంత వరకు న్యాయపరంగా నిలుస్తుందో, ఒకవేళ అమలుకు పూనుకొంటే ట్రిబ్యునల్ తీర్పుపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ముఖ్యమంత్రికి ఇంజనీరింగ్ అధికారులు తప్పకుండా వివరించాలి.

పైగా ఇంతటి భారీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించడం అసాధ్యం. ఇతర ఏ సంస్థ నుంచైనా అప్పు తేవాలంటే కేంద్ర జల సంఘం ఆమోదం తప్పనిసరి. కేంద్ర జలసంఘమే కాదు, అప్పు ఇచ్చే సంస్థలు కూడా నికర జలాలు లేనిదే పైసా ఇవ్వవు. విదేశీ సంస్థలే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఉపాంగాలైన సంస్థలు కూడా ఈ నిబంధన పాటిస్తాయి. ఒకవేళ గోదావరి%-%కావేరి అనుసంధానంలో భాగంగా ఈ పథకం చేపట్టాలంటే పోలవరం నుంచి సాధ్యం కాదని ఈ పాటికే తేలిపోయింది. ఎందుకంటే పోలవరం వద్ద నికర జలాలు లేవు. ఈ పాటికే నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిరె శ్రీరాం వీలు కాదని తేల్చి చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఒకవేళ సమ్మక్క బ్యారేజీ నుండి గోదావరి కావేరి అనుసంధానం మొదలుపెడితే గోదావరి పెన్నా అనుసంధానం ఎంత వరకు సాధ్యం? గోదావరి కావేరి అనుసంధానం చేపడితే ఆంధ్రప్రదేశ్‌కు దక్కేది కేవలం 80టీఎంసీలు మాత్రమే. జగన్మోహన్‌రెడ్డి దాష్టీకం లేకుండా తెలంగాణతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో అంతర్ రాష్ట్ర జల వివాదం ఒక కొలిక్కి వచ్చి ఉంటే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రతిపాదిస్తున్న గోదావరి %-% పెన్నా అనుసంధానంతో రాయలసీమతో పాటు ఉమ్మడి నెల్లూరు ప్రకాశం జిల్లాల పొలాలకు వరద ఉన్న రోజుల్లో కృష్ణ జలాలు మిగిలిన కాలంలో గోదావరి జలాలతో పునీతమయ్యేటివి. రాష్ట్ర జలవనరుల శాఖాధికారులు వచ్చే సమావేశంలో గోదావరి%-%పెన్నా అనుసంధానానికి ముమ్ముందు రానున్న న్యాయపరమైన అంతర్ రాష్ట్ర జల వివాదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నివేదించడం ఎంతైనా అవసరం.

## నిరుపయోగంగా బస్ షెల్టర్లు



**కరీంనగర్** ప్రయాణికులకు సౌకర్యారంగా నిర్మించిన బస్‌షెల్టర్‌లు నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్ని బస్‌షెల్టర్ల వాహనాలకు పార్కింగ్‌లుగా మారగా, మరి కొన్ని మెకానిక్ షెడ్‌లుగా మారాయి. మిగతావి ఆర్టీసీ బస్‌లు ఆగకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కరీంనగర్ మండలంలో తీగలగుట్టపల్లి, నగునూర్, చామనపల్లి, చెర్లబూత్కూర్, మొగ్దుంపూర్, ఇరుకుల్ల, దుర్శేడ్, గుంటూరుపల్లి గ్రామాల్లో ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్ షెల్టర్లు నిర్మించారు. ఆర్టీసి బస్సులు షెల్టర్లు ఉన్న ప్రాంతాల్లో కాకుండా వేరే ప్రాంతాల్లో నిలుపుతున్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. తీగలగుట్టపల్లి బస్ షెల్టర్‌ను పార్కింగ్‌కు ఉపయోగిస్తున్నారు. నగునూర్ బస్ షెల్టర్‌లను మెకానిక్ షెడ్‌గా ఉపయోగిస్తున్నారు. దుర్శేడ్, గుంటూరుపల్లి గ్రామాల్లో బస్‌షెల్టర్ల వద్ద బస్‌లు ఆపడం లేదు. మొగ్దుంపూర్ గ్రామంలోని బస్‌షెల్టర్ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని బస్ షెల్టర్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే గుమ్మనూరు

**గుత్తి,** పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ఆయన ఆస్పత్రి అభివృద్ధి సలహా మండలిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు పాటుపడుతామన్నారు.

ఈ ఆసుపత్రికి చుట్టూ జాతీయ రహదారులతో పాటు ప్రధాన రైల్వే జంక్షన ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను అధికంగా ఇక్కడికే తీసుకొస్తారన్నారు.కనుక వారికి ఎమెర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు ట్రామా సెంటర్ తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

## గ్రామీణ రోడ్లకు కొత్తరూపు

**చోడవరంలోని పీఎస్‌పేట రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు**

**శరవేగంగా చోడవరం- పీఎస్‌పేట రహదారి అభివృద్ధి పనులు**

**పట్టణ పరిధిలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు**

**మిగిలినచోట తారు రోడ్డు నిర్మాణం**

**పలు గ్రామాల ప్రజలకు తీరనున్న రవాణా కష్టాలు**

**చోడవరం, నలవంబరు 29:** ఐదేళ్ల నుంచి కనీస నిర్వహణ పనులకు నోచుకోక అత్యంత దారుణంగా తయారైన చోడవరం-పీఎస్‌పేట రహదారికి మంచి రోజులు వచ్చాయి. అడుగడుగునా భారీ



గోతులతో అధ్వానంగా వున్న రోడ్డు రూపురేఖలు మార్చే పనులు మొదలయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపనతో సరిపెట్టిన ఈ రోడ్డు నిర్మాణ పనులు... కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే మొదలయ్యాయి.

చోడవరంలోని కొత్తూరు జంక్షన్ నుంచి పీఎస్‌పేట మీదుగా జన్నవరం వరకు రహదారిపై ఏర్పడిన భారీ గోతులతో పలు గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చోడవరంలోని కొత్తూరు జంక్షన్ నుంచి పీఎస్‌పేట వరకూ రోడ్డు దారుణంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరి పంట కుంటలను తలపించేవి. గోతులు పూడ్చి రోడ్డును బాగు చేయాలని ఆయా పంచాయతీల ప్రజలు ఎన్నిసార్లు మొత్తుకున్నా నాటి వైసీపీ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. అధికారులను అడిగితే.. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే తామేమి చేయగలమంటూ నిస్సహాయతను వ్యక్తం చేసేవారు. గత ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడతో, ఆటో డ్రైవర్లు శ్రమదానం చేసి గుంతలు పూడ్చారు. ఎట్టకేలకు సాధారణ ఎన్నికలకు కొద్ది నెలల ముందు వైసీపీ ప్రభుత్వం రూ.2.83 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించింది. అయితే గిట్టుబాటు కాదంటూ కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 'పల్లె పండగ' పేరుతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. కొత్తూరు జంక్షన్ నుంచి పీఎస్‌పేట రోడ్డులో సామిల్లు వరకు సీసీ రోడ్డుతోపాటు డ్రైనేజీ కాలువలు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ముమ్మంగా సాగుతున్నాయి. దీంతో స్థానికులు, ఈ మార్గంలో రాకపోకలు సాగించే పలు పంచాయతీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ, కొత్తూరు జంక్షన్ నుంచి సా మిల్లు వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని, మిగిలిన రోడ్డును బీటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.